నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 24 జూన్ 2025 పేజీలు 14

### రైతు భరోసా విజయోత్సవ సభను
# విజయవంతం చేయాలి
## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రైతు భరోసా విజయోత్సవ సభను విజయవంతంగా జరిగేందుకు చేపట్టబోయే ఏర్పాట్లు ఘనంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. హైదరాబాద్‌లోని సెక్రెటరియేట్ ముందుగల రాజీవ్ విగ్రహం ఆవరణ ప్రాంతంలో ఈనెల 24వ తేది మంగళవారం సాయంత్రం రైతు భరోసా విజయోత్సవ సభ నిర్వహణ నేపథ్యంలో చేపట్టబోయే ఏర్పాట్లపై సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోకల్సి రాష్ట్ర మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, తెలంగాణ రైతులను రాజులుగా చూడాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రైతుల వ్యవసాయ పనులకు తొలకరికి ముందుగానే రైతు భరోసాను తొమ్మిది రోజుల్లో రూ. 9వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఈ విజయోత్సవ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డితోపాటు పలువురు రాష్ట్ర మంత్రులు కూడా పాల్గొంటున్నట్లు, అప్పటి దేశ ప్రధాని మన్మోహన్ సింగ్‌గారి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా రైతులకు రూ. 70వేల కోట్లు రుణమాఫీ

మిగతా 2లో

### డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి
## నివాళులర్పించిన కిషన్ రెడ్డి
### యూసుఫ్ గూడాలో మొక్కలు నాటిన కేంద్ర మంత్రి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఒకే దేశం.. ఒకే రాజ్యాంగం.. అని నినదించిన జాతీయ నాయకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని, నా దేశంలో ద్వంద్వ ప్రభుత్వానికి స్థానం లేదని, పోరాడి.. ప్రాణత్యాగం చేసిన మహోన్నత దేశభక్తుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అన్నారు. కాశ్మీర్‌కు ప్రత్యేక అధికారాలు, స్వయం ప్రతిపత్తిని ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించారని, ఆర్టికల్ 370ని తీసుకురావడాన్ని ఖండించారన్నారు. ఈ చట్టం వల్ల దేశ సార్వభౌమత్వానికి పెద్ద అడ్డంకులుగా మారుతాయాని ఆయన భావించారని, ఈ సమస్యపై పార్లమెంటులో పలు సందర్భాల్లో స్వరం సైతం వినిపించారని, దీనిని జాతి, దేశ వ్యతిరేక చర్యగా అభివర్ణిస్తూ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ రక్షణ శాఖ అనుమతి లేకుండానే జమ్మూకశ్మీర్లో పర్యటించాలని నిర్ణయించారని తెలిపారు.

### ప్రమాదకరంగా ఉన్న
## విద్యుత్ స్తంభాలను తొలగించండి
### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



గాజులరామారం మేజర్ న్యూస్ : ప్రమాదకరంగా ఉన్నటువంటి విద్యుత్ స్తంభాన్ని వెంటనే తొలగించాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం 125 - గాజుల రామారం డివిజన్ గాజుల రామారం గ్రామ చౌరస్తాలో రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు అడ్డంగా ఉండి ప్రమాదాలకు కారణమవుతున్న విద్యుత్ స్తంభాలను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే మౌలిక వసతులు, రవాణా వ్యవస్థలు అత్యంత కీలకమని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా షాపూర్ నగర్ ఉషోదయ టవర్స్ చౌరస్తా, కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తా లతో పాటు గాజుల రామారం చౌరస్తాలను అభివృద్ధి పరిచామని అన్నారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తయిన

మిగతా 2లో

# ప్రజావాణికి 224 అర్జీలు
### ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలన్న కమిషనర్ ఆర్ వి కర్ణన్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను బాధ్యత తో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులకు సూచించారు. సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి నగరంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కమిషనర్ వినతులు స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను ఆయా విభాగాలకు పంపి తక్షణ చర్యలకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఒక్క ఫిర్యాదును ఆయా విభాగాల అధికారులు బాధ్యతతో పరిశీలించి పరిష్కారానికి

మిగతా 2లో

# బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి : రవికుమార్ యాదవ్




కొండాపూర్,మేజర్ న్యూస్ : పార్టీ పదవుల్లో నియమితులైన ప్రతి ఒక్కరు అందరినీ కలుపుకుపోతూ, డివిజన్ లోని ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీ బలోపేతానికి తోడ్పడాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ సూచించారు. కొండాపూర్ మసీద్ బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గచ్చిబౌలి డివిజన్ ప్రభారి కేశవరావు , గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి , నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్ర రావు, డివిజన్ అధ్యక్షుడు శివాసింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ నూతన కార్యవర్గం ప్రకటనా కార్యక్రమంలో రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని నియమితులైన వారందరికీ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంస్కరణలు సంక్షేమం గురించి బూత్ స్థాయి నుండి ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. రాబోయే రోజుల్లో జరగబోయే జిహెచ్ఎంసి , అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఇలా ఏ ఎన్నికలు జరిగినా గెలుపే లక్ష్యంగా పనిచేసి డివిజన్ లో కాషాయ జెండా ఎగురవేయాలని కోరారు.డివిజన్ లో పదవులు చేపట్టిన వారిలో ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, హేమ నళిని, కిషన్ గౌలి, నరేందర్ యాదవ్, సంజీవ, సతీష్ గౌడ్, దుర్గారామ్ ,ప్రధాన కార్యదర్శులు సురేంద్ర ముదిరాజ్, బబ్లూ సింగ్, కార్యదర్శులు రంజిత్ పూరి, రితిక, దినేష్ యాదవ్, కోశాధికారి లలిత సూర్య సత్య సుధా , ఎస్టీ మోర్చా అధ్యక్షుడు దేవరకొండ గోపాల్, మహిళా మోర్చ అధ్యక్షురాలు ఉదయలక్ష్మి , బీజేవైఎం అధ్యక్షుడిగా సామ్రాట్ గౌడ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వసంత్ యాదవ్, మీన్ లాల్ సింగ్, అనిల్ గౌడ్, నరేందర్ ముదిరాజ్, వరలక్ష్మి ధీరజ్ , నరసింహ రావు, రవీందర్ రెడ్డి , నరేంద్ర గౌడ్, అమర్ యాదవ్ ,శ్యామ్ యాదవ్ , శివా , విశ్వనాథ్, విశాల్ సింగ్, శ్యాంలేట్ నందు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్‌తో ఎమ్మెల్యే గాంధీ సమావేశం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల పై శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే ను సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో మర్యాదపూర్వకంగా కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ తో చర్చించారు.పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని,పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడాలని ,అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని,వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, మాన్సూన్ సిబ్బందిని అప్రమత్తం గా ఉండేలా చూడాలని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే దృష్టికి తెచ్చారు.అదేవిధంగా చెరువుల సుందరీకరణ , పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు.దీనిపై జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే సానుకూలంగా స్పందించారని అన్నారు.ఈ సమావేశంలో ఎస్ఈ శంకర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బోనాలు సందర్భంగా ఐదు రోజులపాటు స్టాల్స్ నిర్వహణ-రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ బోనాల ఉత్సవాల సందర్భంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదినుంచి 29వ తదేఇవరకు బి.సి. చేతి వృత్తుల కళాకారులచే తయారు చేసిన వివిధ వస్తువుల ప్రదర్శన ,విక్రయంను ట్యాంక్‌బాండ్ అంబేద్కర్ విగ్రహం ప్రక్కనగల ప్రదేశంలో చేపట్టనున్నట్లు రాష్ట్ర బి.సి.,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రదర్శలో కుమ్మరులు వారు తయారుచేసిన మట్టి పాత్రలు,గౌడన్నలచే నిరా స్టాల్,మేదరివారు తయారుచేసిన వెదురు వస్తువులు, హ్యాండ్‌లూమ్స్, పూసలవారి సామాగ్రి ఇతర బి.సి. వర్గాలచే తయారు చేసిన వస్తువులు, తెలంగాణ వంటకాలు,బెస్త సోదరులచే చేప వంటకాలు, ఇతర భోజన స్టాల్స్ ప్రదర్శించబబడతాయన్నారు. ఈ ప్రదర్శన ప్రతి రోజు ఉదయం 10.00



గంటలనుంచి రాత్రి 9.30 గంటలవరకు ఉంటుందని ,ప్రదర్శన ఉచితంగా ఉంటుం దన్నారు. మార్కెట్ ధరలకు అనుగుణంగానే ధరలు నిర్ణయి ంచబడ్డాయని,జిల్లా ప్రజలందరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని,న చ్చిన వస్తువులు, బోజనంగాని కొనుగోలు చేసి చేతివృత్తులవారిని ప్రొత్సహి ంచాలన్నారు.

# దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ

## రవికుమార్ యాదవ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : ఒకే రాజ్యాంగం , ఒకే ప్రధాని, ఒకే చట్టం ఉండాలని ఆశించిన గొప్ప జాతీయవాది శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ త్యాగం మరువలేనిదని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి గ్రామంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఇతర బీజేపీ నాయకులతో కలిసి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ని వాళులర్పించి, మొక్కలు నాటారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని , నెహ్రూ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఆర్టికల్ 370 చట్టాన్ని వ్యతిరేకిస్తూ , కేంద్రమంత్రి పదవి కి రాజీనామా చేసి జనసంఘ్ ను స్థాపించి దేశంలో ఒకే రాజ్యాంగం , ఒకే ప్రధాని, ఒకే చట్టం ఉండాలని ఆశించిన గొప్ప జాతీయవాదని, ఆయన స్ఫూర్తి తోనే ప్రధాని నరేంద్ర మోదీ ఆర్టికల్ 370, 35 -ఏ రద్దు చేయటం జరిగిందని గుర్తుచేశారు. దేశ సమగ్రతను, ఐక్యతను కాపాడేందుకు ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణాత్మక మని, విలువల కోసం కట్టుబడిన వారి జీవితం మనకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తిరుపతి, రమేష్, రంగస్వామి, మార్గ, సురేష్, విష్ణు, క్రాంతి, జీవ శ్రీను, రాజు యాదయ్య, శివ, స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా విజయోత్సవ సభను విజయవంతం చేయాలి

మొదటి పేజి తరువాయి :
జరిగితే, తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు 25లక్ష లమంది రైతులకు రుణమాఫీ కింద రూ.21వేల కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావు,ప్రిన్సిపల్ సెక్రెటరి అహ్మద్ నదీమ్,హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్, అడిషనల్ డి.జి. ఎం.ఎం. భగత్,ట్రాన్స్‌పోర్ట్ శాఖ కమీషనర్ సురేంద్ర మోహన్,,బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్,ఐ.అండ్ పి.ఆర్. కమీషనర్ సిహెచ్.ప్రియాంక, ఉధ్యాన శాఖ కమీషనర్ యాస్మిన్ బాష, విద్యుత్ శాఖ ఎం.డి. ముషారఫ్ అలీ ఫారూఖీ,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,వ్యవసాయ శాఖ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించండి

**మొదటి పేజి తరువాయి :**విద్యుత్ అధికారులు రోడ్డుపక్కకు స్తంభాలను మార్చకపోవడంపై అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉండి అనేక ప్రమాదాలకు కారణమవుతున్న విద్యుత్ స్తంభాలను వెంటనే పక్కకు మార్చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఎం.లక్ష్మణ్, పి.యాదగిరి యాదవ్, పెంటయ్య, శివయ్య, గోవర్ధన్, సురేష్,పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సాయి బాబా, చెట్ల వెంకటేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, వాహిద్, గోవర్ధన్ రెడ్డి, శివా నాయక్, ఆసిఫ్, చంద్ర గౌడ్, ప్రసాద్, జునైద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 224 అర్జీలు

**మొదటి పేజి తరువాయి :**తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఫిర్యాదు ను క్షుణ్ణంగా పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. వివిధ శాఖల మధ్య సమన్వయం మెరుగుపరుచుకుని ఒకే ఫిర్యాదు రిపీట్ కాకుండా నివారించాలని సూచించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 78 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 45, ట్యాక్స్ సెక్షన్ 13, శానిటేషన్ 4, ఇంజనీరింగ్ విభాగం 3, హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి 2, ల్యాండ్ అక్విజిషన్, ఫైనాన్స్, ఏ.సి లీగల్, విజిలెన్స్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 7 ఫిర్యాదు అందింది. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 146 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 57, సికింద్రాబాద్ జోన్ లో 53, శేరిలింగంపల్లి జోన్ లో 17, చార్మినార్ జోన్ లో 8, ఎల్బీనగర్ జోన్ లో 6, ఖైరతాబాద్ జోన్ లో 5 ఆర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో సి ఈ లు రత్నాకర్, నిత్యానంద అడిషనల్ కమిషనర్ లు వేణుగోపాల్, సత్యనారాయణ, యాదగిరి రావు, వేణుగోపాల్ రెడ్డి, పంకజ, నళిని పద్మావతి, సిసిపి శ్రీనివాస్, విజిలెన్స్ అడిషనల్ ఎస్ పి శ్రీనివాస్ టౌన్ ప్లానింగ్ అడిషనల్ సి సి పి లు వెంకన్న, గంగాధర్, ప్రదీప్ రంజిత్, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్, డిప్యూటీ సి ఈ పనస రెడ్డి, హౌసింగ్ ఎస్ ఈ పి వి రవీందర్ రాజేశ్వర రావు, ఏ ఈ బాలాజీ, ఎస్ ఎన్ డి పి డిప్యూటీ సి ఈ పి వి రావు ఎస్టేట్ ఆఫీసర్ ఉమా ప్రకాశ్, అడ్వర్టైజ్మెంట్ ఆఫీసర్ మోహమ్మద్ దుర్ధన భాను, ఆయా విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జంతు ప్రేమికుడు-సంఘ సేవకుడు త్రిమూర్తి పిళ్లయ్‌ను అభినందించిన హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ టి. పురుషోత్తం.....



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్, మేజర్‌న్యూస్ః నాంపల్లి ఏరియా ఆసుపత్రి వెనుక భాగంలో జంతు ప్రేమికుడు ,సంఘ సేవకుడు వికలాం గుడు అయిన త్రిమూర్తి పిళ్లెయ్ మెకానిక్ దుకాణాన్ని హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ టి. పురుషోత్తం ఆదివారం సందర్శించి,మూగ జంతువులకు అందిస్తున్న సేవలపట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంతేగాక, ప్రత్యేకంగా త్రిమూర్తి పిళ్లెయ్‌ను ప్రత్యేకంగా అభినందించడమేగాక, వికలాంగుడుగా ఉండి, మెకానిక్ వృత్తిలో రాణించి, తనతోపాటు ఇతరులకుకూడ ఉపాధి అవకాశాలు కల్పించడం ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం త్రిమూర్తి పిళ్లెయ్ మాట్లాడుతూ తాను గత కొన్ని దశాబ్దాలుగా మూగ జంతువులు అయిన పక్షులకు,గద్దలకు ఆహారాన్ని అందజేస్తున్నట్లు, కోతులకు,ఆవులకుకూడా ఆహారాన్ని అందజేస్తుంటానని,తాను సంపాదించిన సంపాదనలోనే కొంతమేరకు మూగ ప్రాణుల ఆకలిని తీర్చేందుకు తాను గత కొన్ని దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నానని ఆయన చెప్పారు. తనకు మూగ ప్రాణులంటే ఎంతో ప్రాణమని,అందుకే తాను మూగ ప్రాణులకు నిత్యం ఆహారాన్ని,తాగునీటిని సదుపాయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. తన మెకానిక్ షెడ్‌కు హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ టి. పురుషోత్తంగారు వచ్చినందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని,ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు త్రిమూర్తి పిళ్లెయ్ తెలిపారు

# బీసీ కులాల్లో చైతన్యం తీసుకరావడానికి “మాస్” రాష్ట్ర కమిటీ కృషి చేయాలి

## రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో, వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు పిలుపు








ఎల్బీనగర్,మేజర్ న్యూస్ ప్రతినిధి: గ్రామాలలో అనైక్యతగా ఉన్న బీసీల మధ్య సఖ్యత ,సామాజిక,ఆర్థిక,రాజకీయ,చైతన్యం తీసుకరావడానికి మాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు పిలుపునిచ్చారు.ఆదివారం “మాస్” మొదటి రాష్ట్ర కార్యవర్గ సమావేశం (మన ఆలోచన సాధన సమితి) రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో,రాష్ట్ర ప్రథమ కార్యవర్గ సమావేశం నాగోల్ లోని”మాస్” ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గడ్డం నరసింహ గౌడ్ ,దొంత ఆనందం, పూస నరసింహ బెస్త, నేరెళ్ల దేవేందర్ జి ,పాల్గొని, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. నెల రోజులపాటు మొదటి విడత గ్రామ బాట కార్యక్రమాన్ని నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా,37 నియోజక వర్గాలలో,135 గ్రామాలు మండలాలలో, మున్సిపాలిటీలలో, నియోజకవర్గ కేంద్రాలలో మాస్ జెండాలను ఆవిష్కరించిన సభ్యులను అభినందించారు. రెండో విడుత గ్రామ బాట కార్యక్రమం పై రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో విస్తృతంగా చర్చించారు. గ్రామాలలో మాస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల ద్వారా ఆకర్షితులై పెద్ద ఎత్తున వచ్చిన బీసీ యువకులకు, నాయకులకు, శిక్షణా శిబిరాలు,ఓరియంటేషన్ తరగతుల ద్వారా శిక్షణ ఇవ్వాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, కోరంగి దుర్గ రాణి రజక,గుండ్ల ఆంజనేయులు గౌడ్, గుంటిపాటి పూసల,విద్యాసాగర్ ముదిరాజ్, కోరంగి దుర్గారాణి రజక,పంతంగి విటలయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు,బచ్చనబోయిన శ్రీనివాసులు యాదవ్, గోదా మల్లికార్జున్ గౌడ్ ,కార్యదర్శులు గౌటి రమాదేవి, శ్రీగాది కృష్ణయ్య నాయి, పన్నీరు సత్యం పూస, వట్టిపల్లి వెంకటేష్ రజక, ఆర్గనైజింగ్ కార్యదర్శులు, నక్క కాశీనాథ్ నేత చుక్కల సత్యనారాయణ గంగపుత్ర, ప్రచార కార్యదర్శిలు, పెద్దవూర బ్రహ్మయ్య రజక, జక్కుల బాలరాజ్ యాదవ్, పెండం లక్ష్మణ్ నేత, అధికార ప్రతినిధులు, ఆవుల వెంకట్ యాదవ్, కోశాధికారులు వడ్డేపల్లి దశరథ్ సాగర్, నాంపల్లి రవి ప్రజాపతి, కొండల్ రావు(సీనియర్ న్యాయవాది),బాసబత్తిని రాజేశం,విద్యా వెంకట్, సీనియర్ పాత్రికేయులు, పాల్గొన్నారు.

# కాలనీలలో డ్రైనేజ్ రోడ్ పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీలో ఆదివారం ప్రారంభమైన డ్రైనేజ్ పనులు , మొగల్ కాలనీలో రోడ్ పనులను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మౌలాలి 138 డివిజన్ అధ్యక్షు డు పోతుల వినోద్ యాదవ్ మాట్లాడుతూ.. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో అభివృద్ధి పనులు ప్రారంభమైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్, చుంకు శ్రీనివాస్, నరసింగరావు, భాస్కర్, శ్రీనివాస్, శివాజీ, సలీం, నరసింహ, మల్లేష్, ఇర్ఫాన్, కృష్ణ,అజయ్, ప్రేమ్, వెంకటే శ్వర నగర్ కాలనీ ప్రెసిడెంట్ మూర్తి, చీఫ్ అడ్వైజర్ బాపిరాజు, సతీష్ ట్రెజరర్, కమిటీ సభ్యులు విశ్వనాధ్, శశి, మొగల్ కాలనీ ప్రెసిడెంట్ శివాజీ, గోపి,బాలరాజు, హరిబా బు, సంతోష్, లక్ష్మణ్, మనోజ్, చందు, రాందా స్ ,జానీ, ప్రతాప్, నవీన్, సతీష్, లతీఫా, మౌనిక, రేఖ తదితరులు పాల్గొన్నారు.

## బండ చెరువు స్థలాన్ని కాపాడాలి : కార్పొరేటర్ సునీతయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బండ చెరువు ఆనుకొని ఉన్న ఖాళీ స్థలం కబ్జాకు గురి అవుతుందని దీనిని పరిరక్షించాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. ఈ మేరకు సోమవారం ఆమె, హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్ కె హెచ్ కాలనీ లో పార్కు కూడా కబ్జా చేసి ఇల్లు కట్టారని,తాను అధికారులకు గతంలోనే ఫిర్యాదు చేసినా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఇకనైనా పై రెండు సమస్యలపైన హైడ్రా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ కె హెచ్ కాలనీ ప్రతినిధి అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా పోరాటాలు తీవ్రతరం చేస్తాం ...

- ఏ సహజ వనరుల దోపిడీని అడ్డుకున్నందుకే మావోయిస్టులు, ఆదివాసీల హత్యలు
- ఆపరేషన్ కగార్ ను ఆపాలని ఏఐవైఎఫ్ ఛలో రాజ్ భవన్, అరెస్ట్ చేసిన పోలీసులు




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నదని భయంకరమైన నరమేధ చర్యలు వెంటనే ఆపాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఖైరతాబాద్ చౌరస్తా నుండి రాజ్ భవన్ కు ర్యాలీగా వెళ్తున్న కార్యకర్తలను అడ్డుకుని,పోలీసులు అక్రమ అరెస్టు చేశారు.తోపులాటలో పలువురు నేతలకు గాయాలు అయ్యాయి. అరెస్ట్ చేసిన నేతలను పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ దండకారణ్యం తుపాకుల గర్జనతో దద్దరిల్లుతున్నదని, మావోయిస్టులతో పాటు అమాయక ఆదివాసీల నెత్తురు ఏరులై పారుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆరు నెలలుగా ఏకధాటిగా కొనసాగుతున్న కూంబింగ్ ఆదివాసీ గూడాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నదని, ‘మావోయిస్టు రహిత భారత్’ కోసమంటూ చేపట్టిన ‘ఆపరేషన్ కగార్’ మానవ హక్కుల్ని ఉల్లంఘిస్తూ చేస్తున్న మారణ హోమం వెనుక ఉన్న ఉద్దేశమేంటి? ప్రశ్నించారు. అడవుల్లో మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాల్లో ఉన్న ఖనిజ నిక్షేపాలు. అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు అటవీ సంపదను దోచి పెట్టేందుకే ఈ నరమేధం అని, ‘ఖనిజ’ వేట అందులో భాగమేనని వారు ఉద్ఘటించారు. ఛత్తీస్ గడ్ లో బొగ్గు, ఇనుము, సున్నపు రాయి, డోలమైట్, బాక్సైట్ నిక్షేపాలకు ప్రసిద్ధి. దేశంలో టిన్ ఖనిజాన్ని ఉత్పత్తి చేసే ఏకైక రాష్ట్రం ఇదేనన్నారు. లక్షల కోట్ల రూపాయల విలువైన ఖనిజ సంపదపై దేశ బడా కార్పొరేట్ల కన్నుపడిందని, ఈ ఏడాది జనవరిలో ఏడువేల ఎకరాల్లో నాలుగు పదమూడవ ఖనిజ బ్లాకుల వేలానికి సిద్ధమైందని, ఈ ఖనిజ తవ్వకాలతో ఎక్కువ నష్టం జరిగేది అక్కడ నివసించే ఆదివాసులకేనన్నారు. అడవిని, వారిని విడదీసి చూడలేమని,ఈ తెగలను మైదాన ప్రాంతాలకు తరలించేందుకు సర్కార్లు చేయని కుట్రలేదన్నారు. దేశ సంపద ప్రజలందరికీ చెందాలే తప్ప బడా పెట్టుబడిదారీ కార్పొరేట్ లకు కాదని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 21 జీవించే హక్కును కాలరాస్తున్న నరేంద్రమోదీ విధానాలను మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకువెళ్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బిజ్జ శ్రీనివాసులు, టి. సత్య ప్రసాద్, పేరబోయిన మహేందర్, శ్రీమాన్,చేపూరి కొండల్, రాష్ట్ర సమితి సభ్యులు ఆర్. బాలక్రిష్ణ, చిలుక రాజ్ శ్రీను, సల్మాన్ బేగ్, శివ కుమార్, మహమూద్, మాజీద్, కొండూరి వెంకటేష్, అశోక్, బిచ్చల శ్రీనివాస్,హేమంత్, నయీమ్, అశోక్,వెంకటేష్, సురేష్, మధు, మధుకర్ లతో పాటు 30మంది పాల్గొన్నారు.

# మత్తుకు దూరంగా ఉండి చెట్లులా ఉపయోగపడదాం



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : యాంటీ డ్రగ్ డే సందర్భంగా సుల్తాన్ బజార్ స్టేషన్ అధికారులు మహిళ విశ్వవిద్యాలయంలో మొక్కలు నాటారు. సుల్తాన్ బజార్ డివిజన్ ఏసిపి కే మట్టయ్య, ఇన్స్పెక్టర్ కె నరసింహ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ పచ్చని చెట్లలా సమాజానికి ఉపయోగపడాలని యువతకు మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ పీస్ కమిటీ మెంబర్, అడ్వకేట్ సత్యనారాయణ, ఎస్సై మధుసూదన్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## శరత్ సిటీ క్యాపిటల్ మాల్ లో తమ ఎలక్ట్రిక్ ఎస్ యు వి మోడళ్లను ప్రదర్శిస్తోన్న విన్‌ఫాస్ట్




హైదరాబాద్ , మేజర్ న్యూస్: హైదరాబాద్ లో శరత్ సిటీ క్యాపిటల్ మాల్ లో ఇటీవల తాము విడుదల చేసిన విద్యుత్ వాహనాలను విన్‌ఫాస్ట్ సంస్థ ప్రదరిస్తోంది. భారతదేశంలోని 11 రాష్ట్రాల లోని ప్రధాన నగారాల్లోని ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో తమ ప్రీమియం ఎలక్ట్రిక్ ఎస్ యు వి విఎఫ్ 7 మరియు విఎఫ్ 6లను ప్రదర్శిస్తోన్నట్లు వెల్లడించిన విన్‌ఫాస్ట్ అందులో భాగంగా హైదరాబాద్ లో వీటిని ప్రదర్శిస్తున్నామని వెల్లడించింది . భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో వీటిని విడుదల చేసిన తర్వాత బహిరంగంగా వీటిని ప్రదర్శించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా విన్‌ఫాస్ట్ ఆసియా సీఈఓ శ్రీ ఫామ్ సాన్ చౌ మాట్లాడుతూ “భారత్ మొబిలిటీ ఎక్స్‌పో వద్ద సానుకూల స్పందన అందుకున్న తర్వాత, విఎఫ్ 7 మరియు విఎఫ్ 6 లను భారతీయ వినియోగదారులకు దగ్గరగా తీసుకురావాలనే లక్ష్యంలో భాగంగా వీటిని ఈ మాల్ లో ప్రదర్శిస్తున్నాము. ఈవీ ప్రేమికులు మా ఎలక్ట్రిక్ ఎస్ యు వి లను ప్రత్యక్షంగా తిలకించేందుకు ఇది అవకాశాన్ని అందిస్తుంది” అని అన్నారు.

# నిరుపేద ప్రజలకు ఆపన్న హస్తంలా ముఖ్యమంత్రి సహాయ నిధి పనిచేస్తుంది : బండి రమేష్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :నిరుపేద ప్రజలకు ఆపన్న హస్తంలా ముఖ్యమంత్రి సహాయ నిధి పనిచేస్తుందని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి రమేష్ పేర్కొన్నారు.
కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఓల్డ్ బోయిన్పల్లి చెందిన నసీం ఫర్ దోస్త్, 60,000 వేల రూపాయల , మూసాపేట్ కి చెందిన ఉమా మహేష్ కు 50,000 వేల రూపాయల , ఓల్డ్ బోయిన్పల్లి కి చెందిన అయేషా నయీమ్ కి 60,000వేల రూపాయల , ఫతేనగర్ డివిజన్లోని ఇంద్రాణి కి 60,000 వేల రూపాయల ,బాలానగర్ డివిజన్లోని పర్విన్ జహాన్ కి 30,000 వేల రూపాయల చెక్కులు మంజూరైనవి. సోమవారం చెక్కు లను మూసాపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం బండి రమేష్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, కుక్కల రమేష్, ఆయాజ్, అస్లాం ,హమీద్ ,రాజ్ పటేల్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.




ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను

## - తలసాని శ్రీనివాస్ యాదవ్




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో బీ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని కార్యాలయం వద్ద జులై 9 నుండి 12 వ తేదీ వరకు అమీర్ పేట లోని మున్సిపల్ గ్రౌండ్ లో నిర్వహించే తలసాని యువసేన క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోర్నమెంట్ లను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీర్ పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోష్ కుమార్, వనం శ్రీనివాస్, సచిన్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్‌కు తిలోదకాలు : ఆకుల సతీష్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో ప్రోటోకాల్‌కు తిలోదకాలిస్తున్న ఘటనలు విచారకరమని ఆకుల సతీష్ పేర్కొన్నారు. ప్రోటోకాల్ లేకుండా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు, నాయకుల పనుల ప్రారంభోత్సవాలపై జిల్లా అడిషనల్ కలెక్టర్ కు ఆకుల సతీష్ బృందం తరఫున సోమవారం అధికారికంగా ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా నిజాంపేట్, దుండిగల్ కొంపల్లి జిహెచ్ఎంసి కమిషనర్లకు ప్రోటోకాల్ ప్రకారం పనుల ప్రారంభోత్సవాలు జరిగే లాగా చూడాలని ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో నేరుగా సంబంధమున్న ప్రజాప్రతినిధులను పక్కనబెట్టి, అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు అధికారుల సహకారంతో స్వయంగా ప్రారంభోత్సవాలు నిర్వహించడం ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే చర్యగా మేము ఖండిస్తున్నామని అన్నారు. ప్రజలే ఎన్నుకున్న ప్రజాప్రతినిధులను అవమానించటం, తీవ్రంగా ఆందోళన కలిగిస్తోందని, ముఖ్యంగా నిజాంపేట్, గాజులు రామారా%శీ% కమిషనర్లు సహా సంబంధిత అధికారులపై విచారణ జరిపి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అభివృద్ధి పనుల



ప్రారంభోత్సవాలు మున్సిపల్ చట్టం ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా నిర్వహించే విధంగా స్పష్టమైన ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, ఈశ్వర్ రెడ్డి, చందు, పిబి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతమైన చిత్రకళ "బియాండ్ ది బ్రష్"

## రవీంద్రభారతిలో ప్రారంభమైన ఆర్ట్ ఎగ్జిబిషన్



రవీంద్రభారతి జూన్ 23 : అద్భుతమైన కళాత్మక చిత్రకళ బియాండ్ ది బ్రష్ అని తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతి శాఖ సౌజన్యంతో పికాసో ది స్కూల్ అఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో తెలంగాణ భాష సంస్కృతి శాఖ సౌజన్యంతో పికాసో ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ "బియాండ్ ది బ్రష్" ఆర్ట్ ఎగ్జిబిషన్-2025 ను తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిత్రలేఖనం అనేది అద్భుతమైన కళ అని పేర్కొన్నారు. పికాసో ది స్కూల్ అఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు అనేక చిత్రకళ ప్రదర్శన రవీంద్రభారతిలో ప్రదర్శించారని వివరించారు . పిక్యాసో ది స్కూల్ అఫ్ ఆర్ట్స్ అనేకమంది విద్యార్థులు శిక్షణను ఇచ్చి వారు వేసిన పెయింటింగ్ ను ఎగ్జిబిషన్ ద్వారా ప్రదర్శింపజేయడం సంతోషదాయకమన్నారు. పికాసో ద స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ బైరు రమేష్ మాట్లాడుతూ.. ఈనెల 22వ తేదీ ప్రారంభమైన ఎగ్జిబిషన్ ఈ నెల 24వ తేదీ వరకు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. చిత్రకళ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ప్రదర్శనను తిలకించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ బిసి కమిషన్ చైర్మన్, సామాజిక తత్వవేత్త, బిఎస్ రాములు, రాష్ట్రపతి నిలయం (బొల్లారం)మేనేజర్ డాక్టర్ కె. రజనీ ప్రియ, మానవతావాది, మహిళా హక్కుల న్యాయవాది డాక్టర్ శ్రీదేవి దుంప, అమరవీరుల స్మారక స్థూప సృష్టికర్త ఎం.వి.రమణ రెడ్డి, ప్రఖ్యాత తెలుగు రచయిత్రి అయినంపూడి శ్రీలక్ష్మి , అసిస్టెంట్ ప్రొఫెసర్ మహేష్ తదితరులు పాల్గొని ఎగ్జిబిషన్ ను తిలకించారు.

## రంగనాథ కల్చరల్ అసోసియేషన్ భవనంలో జనహిత్ సేవ ట్రస్ట్ సొసైటీల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్ ,మేజర్‌న్యూస్ః జియాగూడలోని రంగనాథ కల్చరల్ అసోసియేషన్ భవనంలో జనహిత్ సేవ ట్రస్ట్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ కిమ్స్ ఫౌండేషన అండ్ రిసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం ఉచి త వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోగులకు స్థానిక కార్పొరేటర్ బోయినిదర్శన్, నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ.అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్, టి. ఇంద్ర భారతి,నర్సింగ్‌రావు, డాక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.




# గౌరవప్రదమైన ఘట్టంగా భావిస్తున్నాను

## -బిజెపి నేత ఆకుల మహేశ్ కుమార్



అమీర్ పేట,మేజర్ న్యూస్:హర్యాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ రచించిన ప్రజల కథే నా ఆత్మకథ పుస్తకాన్ని స్వయంగా ఆయన చేతుల మీదుగానే అందుకోవడం గౌరవప్రదమైన ఘట్టంగా భావిస్తున్నానని సనత్ నగర్ నియోజకవర్గ బిజెపి జాయింట్ కన్వీనర్ ఆకుల మహేశ్ కుమార్ అన్నారు.పుస్తక విషయమై ఆయన సోమవారం మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం,సేవా దృక్పథం,జీవితంలో ఎదుర్కొన్న సవాళ్లు,సాధనల్ని ఈ పుస్తకంలో విశ్లేషణాత్మకంగా పొందుపరిచారన్నారు.ఈ పుస్తకం చదివిన ప్రతి ఒక్కరికీ ఆత్మవిశ్వాసాన్ని,దేశ సేవపై నిబద్ధతను,ప్రజల పట్ల ప్రేమను కలిగించగలదని విశ్వసిస్తున్నా అన్నారు. పాఠకులందరూ పుస్తకాన్ని తప్పక చదివి స్ఫూర్తి పొందాలని ఆకాంక్షించారు.

# 50వేల మందికి పైగా భక్తులకు ప్రసాదం

## -ఎమ్మెల్యే తలసానికి ఆహ్వానం



అమీర్ పేట,మేజర్ న్యూస్: బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో జూలై 1న జరిగే ఎల్లమ్మ కల్యాణానికి 50వేల మందికి పైగా భక్తులకు ప్రసాద వితరణ చేయనున్నట్లు శ్రీ రేణుక ఎల్లమ్మ సేవా సమితి ప్రకటించింది.ఈ మేరకు సమితి సభ్యులు మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.అమ్మవారి కల్యాణం సందర్భంగా తాము నిర్వహించనున్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా హాజరవ్వాలని ఆహ్వానించారు.ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షుడు బొల్లిపాక నగేశ మాట్లాడుతూ ప్రతి ఏడాది అమ్మవారి భక్తులకు ప్రసాద వితరణ చేస్తున్నామన్నారు.ఈ ఏడాది కూడా 50వేల మంది భక్తులకు తగ్గకుండా ప్రసాద పంపిణీ చేస్తామని తెలియజేశారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో అమీర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎం.హనుమంత రావు,నాయకులు అశోక్ యాదవ్,సంతోష్ మణికుమార్,వనం శ్రీనివాస్,సేవా సమితి ప్రతినిధులు ఆర్.సత్యనారాయణ, వెంకటేశ్ యాదవ్,దుర్గాప్రసాద్,బొడ్డుపల్లి రమేశ్ తదితరులున్నారు.

## నూతన డ్రైనేజీ పనుల ప్రాంతాన్ని పరిశీలించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌కెడినగర్ కాలనీలో నూతన డ్రైనేజీ పైప్ లైన్ పనులు ప్రారంభం కానున్న నేపద్యంలో సోమవారం అట్టి ప్రాంతాన్ని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పరిశీలించారు. రాబోయే రెండు రోజుల్లో నూతన డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరివెన్నెల, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ఓపెన్ నాలాలలో వ్యర్థాలు వేయరాదు

## ఇళ్ళలోని చెత్తను స్వచ్ఛ ఆటో కార్మికులకు అందజేయండి : కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఓపెన్ నాలాలలో వ్యర్థాలు వేయవద్దని, తద్వారా వర్షాకాలంలో నాలాలో మురికి నీరు పారుద లకు అడ్డంకిగా మారి మీ కాలనీలు జలమ యమై మునిగిపోతారయని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ కోరారు. సోమవారం జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ ఆదేశాల మేరకు మల్కాజి గిరి సర్కిల్ ఆధ్వర్యంలో 139 ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సత్తిరెడ్డి కాలనీలో వర్షాకాల ముందస్తు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిం చిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడు తూ..పరిసరాల పరిశుభ్రతకు జీహెచ్ఎంసీ తీసుకుంటున్న చర్యలతో పాటు ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా వారికి సహకరించాలని కోరారు. మీ నివాసిత ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మీ అందరి బాధ్యత అన్నారు. సత్తిరెడ్డి కాలనీ ఉన్నటువంటి పెద్ద మురుగునీటి కాలువ పరివాహక ప్రాంతాలలో సుమారు 50 మంది కార్మికులతో ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. అలాగే సత్తిరెడ్డి కాలనీ ప్రజలు కూడా తమ ఇంటిలోని పాత దుస్తులు, ప్లాస్టిక్, చెప్పులు తదితర వస్తువు లు అన్ని మరుగునీటి కాలువలో వేస్తున్నార ని ఫిర్యాదులు అందుతున్నాయని, అట్టి వ్యర్థాలు ఈ కాల్వలోని కల్వర్టుల వద్ద పేరుకు పోయి అకాల వర్షాలకు కాలువలు నుంచి మురుగు నీరు బయటకు వస్తుందని చెప్పారు. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమ యమవుతున్నాయని తెలిపారు. ఓపెన్ నాలాలలో వ్యర్థాలు వేయరాదని ఇంటిలోని చెత్తను జిహెచ్ఎంసి వారు ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆటో టిప్పర్ల కార్మికులకు అందజేయా లని కోరారు. నూతనంగా భవనం నిర్మాణా లు చేపట్టే వారు, పాత భవనాలను ఆధునీ కరించుకునేవారు భవన శిధిలాలను రోడ్ల పైన, బహిరంగ ప్రదేశాలలో వేయవద్దని సూచించారు. ఇందుకు జిహెచ్ఎంసి వారు ఏర్పాటు చేసిన కనస్ట్రక్షన్ %డ% డిమాలిషన్ సీ అండ్ డీ వారిని సంప్రదించినచో మీ ఇళ్ళ లోని భవన వ్యర్థాలను తక్కువ ధరలకు తొలగిస్తారని తెలిపారు. డివిజన్ లో ఎక్కు వగా మురికివాడలు ఉన్నందున ప్రజల అంటు వ్యాధులు బారిన పడే అవకాశం అధికంగా ఉన్నందని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. మల్కాజి గిరి సర్కిల్ ఉపవైద్యాధికారిణి మంజుల మాట్లాడుతూ..మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. మహిళలు తమ ఇంటి లోని చెత్తను నిరుపయోగమైన వస్తువులు, పాత టైర్లు, ట్యూబ్ లు, తొట్లు, కూలర్లు ఎప్పటికప్పుడు తొలగించుకుంటే దోమల బెడద తప్పుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్ వైజర్ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఏ లు రాములు, శేఖర్, పద్మ, యాదగిరి, కాంగ్రె స్ నాయకులు బాబు, సత్యనారాయణ, కిషోర్, కాలనీ అధ్యక్షుడు బల్వంత్ రెడ్డి, శ్రీనివాస్, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు

# కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ ఆలయ అభివృద్ధికి కృషి

### ప్రమాణ స్వీకారం చేసిన నూతన ఆలయ ధర్మకర్త ముద్ద రాజేశ్వరి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :పురాతన చరిత్ర కలిగిన కర్మన్ఘాట్ ధ్యానాంజనేయ ఆలయ నూతన ధర్మకర్తగా చంపాపేట్ దుర్గాభవాని నగర్ కాలనీకి చెందిన ముద్ద రాజేశ్వరి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ముద్ద రాజేశ్వరి మాట్లాడుతూ ధ్యానాంజనేయ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని అన్నారు .తోటి ధర్మకర్తలతో కలిసి ఆలయ అభివృద్ధికి ప్రణాళికలు తయారుచేసి ముందుకు సాగుతానని వెల్లడించారు. తనకు ఆలయ ధర్మకర్తగా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ ప్రభుత్వ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. అనంతరం మధుయాష్కి గౌడ్ తో పాటు, ఆలయ చైర్మన్ ధర్మకర్తలకు ఆంజనేయుని ప్రతిమలు అందించి భారీ సన్మానం నిర్వహించారు.

టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ మాట్లాడుతూ ఐక్యంగా ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలని ధర్మకర్తలకు సూచించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో ధర్మకర్త ముద్ద రాజేశ్వరి హనుమంతరావు తో పాటు ఆమె కుమారులు మీర్పేట్ కార్పొరేటర్ ముద్ద పవన్, ఆలయ మాజీ ధర్మకర్త ముద్ద కళ్యాణ్ ,ధ్యానాంజనేయ ఆలయ ఈవో లావణ్య, ఆలయ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు దిండు ప్రవీణ్ గౌడ్, నారాయణ, దుర్గా రెడ్డి, తోకటి కిరణ్, పూల నాగరాజు, బండి గారి శ్రీనివాస్ గౌడ్, కంచర్ల కవిత ,ఓరుగంటి నరేష్, కొండ్రు సంతోష్ ,సింగంశెట్టి శ్రీనివాస్, స్థానిక నాయకులు జయంత్ నవదీప్ సురేందర్ రెడ్డి అరవింద్ చందు సుచిత్ సాయి ప్రకాష్ సందీప్ వికాస్ సతీష్ యాదవ్ శ్రీకాంత్, ఆలయ సిబ్బంది రమాదేవి వెంకటయ్య, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివి...

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాశరావు, అద్వానీ సూర్యారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాశ్రావు, అద్వానీ సూర్యరావులు పేర్కొన్నారు. డాక్టర్ శ్యామ్ ముఖర్జీ 72వ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి బీజేపీ కార్యాలయంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాశ్ రావు, అర్జునపల్లి సూర్యారావు పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన అనంతరం అర్జునపల్లి సూర్యారావు మాట్లాడుతూ దేశానికి ఏకత్వం, సమాఖ్య పటుత్వం అవసరం అనే నినాదంతో ప్రత్యేక హోదా వ్యతిరేకంగా జమ్మూ కాశ్మీర్కు వెళ్లిన మహనీయుడు శ్యామప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. వారి త్యాగం వల్లే నేడు దేశం ఒకే రాజ్యాంగం, ఒకే జెండా, ఒకే ప్రధానితో కొనసాగుతోందనీ ఆయన ఆశయాలను సాకారం చేయడం ప్రతి బీజేపీ కార్యకర్త ధ్యేయంగా చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జి.పాపరావు, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం, డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు, జి రమేష్, ఏ.భూపాల్ రెడ్డి, డివిజన్ నాయకులు కట్టా శంకర్ రెడ్డి, దిలీప్, దుర్గాప్రసాదరావు, సంతోష్ గుప్తా, ప్రశాంత్ రావు, రామకృష్ణ,రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### మానవ హక్కుల కమిటీ నల్గొండ జిల్లా చైర్మన్‌గా వట్టికూటి లక్ష్మణ్ గౌడ్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జాతీయ మానవ హక్కుల కమిటీ నల్లగొండ జిల్లా చైర్మన్‌గా నడిగూడెం కు చెందిన వట్టికూటి లక్ష్మణ్ గౌడ్ ను నియమిస్తూ సోమవారము ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్, రాష్ట్ర చైర్మన్ బద్దిబడిగ శ్రీనివాస్ రెడ్డి లు లక్ష్మణ్ గౌడ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మానవ హక్కుల సంఘాన్ని బలోపేతం చేస్తామని కమిటీలను ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. తనను నియమించిన రాష్ట్ర, జాతీయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియామకం పట్ల పలువురు హర్షం ప్రకటించారు.

# గొప్ప దేశభక్తుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశ ఐక్యత కోసం జీవితాన్ని అర్పించిన గొప్ప దేశభక్తుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ అని కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ అన్నారు. ఈ మేరకు సోమవారం శ్యాంప్రసాద్ ముఖర్జీ 70వ బలిదాన్ దివాస్ సందర్భంగా గన్ ఫౌండ్రీ డివిజన్లోని ఇస్సామియా బజార్, గన్ ఫౌండ్రీ, కందస్వామి లైన్, రామ్ కోటి ప్రాంతాలలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాశ్మీర్ ను భారత్ లో అంతర్భాగంగా చూడాలని ఆకాంక్షించిన గొప్ప నాయకుడు ముఖర్జీ అన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేయాలని బలంగా ఆకాంక్షించాడని తెలిపారు. భారతదేశ ఏకత్వానికి కట్టుబడి ఉన్న నాయకుడు ముఖర్జీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ జిల్లా మాజీ అధ్యక్షులు పాండు యాదవ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓ ప్రకాష్, శ్రీకాంత్, రాకేష్ ,వివేక్ ,సంజయ్ గణాటి, అజయ్ తుల్సన్, సురేందర్ శర్మ, దీపక్, నితిన్ జైస్వాల్ ,నిర్మల్, సాయి గౌడ్, కార్తీక్, కావ్య ,విజయ్ సింగ్, శ్యామ్ నాయుడు, అపర్ణ తదితరులు పాల్గొన్నారు

### రాంగోపాల్ పేట్‌లో ఉరుస్ ఈ షరీఫ్ - అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : రాంగోపాల్ పేట్ డివిజన్ పరిధిలో బోట్స్ క్లబ్ దర్గా రోజాతుల్ అష్ఫియా కబరిస్తాన్ లో 177వ ఉరుస్ ఈ షరీఫ్ హజ్రత్ సయ్యద్ షా సూఫీ ఉరూస్ లో అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్, దర్గా కమిటీ సభ్యులు మరియు డివిజన్ నాయకులు తో కలిసి ఉరుస్ ఈ షరీఫ్ లో పాల్గొన్నారు. అనంతరం రాంగోపాల్ పేట్ డివిజన్ పరిధిలో ఆశిరా?నా బస్తీలో నిర్వహించిన ఉరుస్ ఈ షరీఫ్ లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజిత్, ఆరున్ భాయ్, యాకూబ్,రఫీ అశ్వత్ సయ్యద్ నూరు అశ్వియ సూపి తదితరులు పాల్గొన్నారు.

### వికసిత్ భారత్ సంకల్ప సభ'కు తరలిన బీజేపీ నాయకులు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్ లో ఆదివారం మల్కా జిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వికసిత్ భారత్ సంకల్ప సభ' కు మల్కాజిగిరి నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. బీజేపీ రాష్ట్ర కార్య వర్గసభ్యులు వీకే మహేష్ ముదిరాజ్, సీనియర్ నేతలు ధనుంజయ, మేకల మోహన్ యాదవ్, మడిపడిగ జగదీష్ గౌడ్ వెంకటేష్ ముదిరాజ్ తదితరులు బీజేపీ సభకు తరలి వెళ్లారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
24 జూన్ 2025

# అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్యేయం : మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, నేనున్నానంటూ ఆదుకునే వ్యక్తి కొలన్ హనుమంత్ రెడ్డి అని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, వారి అభివృద్ధికి సహకరిస్తున్నారని మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ సాయిహనురాగ్ కాలనీ రోడ్డు నెంబర్ 4 తన్వి హిల్స్ నుండి రోడ్డు నెంబర్ 1 కావ్య అవెన్యూ వరకు యూజీడీ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కొరకు దాదాపు 23 లక్షల ఫండ్ తో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి శాంక్షన్ చేపించారు. శాంక్షన్ అయిన నిధులతో సోమవారం మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపాల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ కోలన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ 18వ డివిజన్ అధ్యక్షులు రాజేందర్ యూత్ ప్రెసిడెంట్ జీతూ, నందనవనం మురళీ, తన్వి హిల్స్ వంశీ, కావ్య అవెన్యూ ప్రెసిడెంట్ శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ రామకృష్ణ, సేవ సమితి ప్రెసిడెంట్ షెబిర్, రామకృష్ణ, శ్రీనివాస్, సాయిఅనురాగ్ కాలనీ శ్రీనివాసరెడ్డి, కాలనీ మెంబర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా త్రివేణి విజయ అమృత వాహిని 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






జీడిమెట్ల మేజర్ న్యూస్ :చింతల్ లోని జరిగిన త్రివేణి స్కూల్ లో త్రివేణి విజయమృత వాహిని 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సి ఆర్ ఓ వెంకటరావు, స్కూల్ ప్రిన్సిపల్ శివ కీర్తన, వైస్ ప్రిన్సిపల్ నళిని క్యాంపస్ ఇంచార్జ్ క్రాంతి, విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఆర్ఓ వెంకట్రావు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం 32వ ఆవిర్భావ దినోత్సవం అని, జాతీయ, అంతర్జాతీయ పోటీలలో విద్యార్థుల విజయాలతో త్రివేణి నిశ్శబ్దంగా, నిరంతరం తన పనిని చేసుకుంటూ వెళుతోందన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించే దిశగా ప్రయాణం కొనసాగుతుందని తెలియజేశారు. స్కూల్ ప్రిన్సిపల్ శివ కీర్తన మాట్లాడుతూ గతంలో మార్కుల విద్యా విధానంలో రాష్ట్రస్థాయిలో త్రివేణి విద్యార్థులు నిలిచారని, మళ్లీ మార్కుల విద్యా విధానంలో రాష్ట్రస్థాయిలో 4,7 స్థానాలతో ఎస్ఎస్సి లో అగ్రగామిగా త్రివేణి విద్యార్థులు నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమి నాడు పుట్టిన త్రివేణి, 32 ఏళ్ల అద్భుతమైన ప్రస్థానాన్ని పూర్తి చేసుకుందని సుశిక్షితులైన ఉపాధ్యాయ బృందం చూపిన నిబద్ధత ప్రశంసనీయమన్నారు. ప్రమాణాలలోనూ, ఫలితాలలోనూ మేటిగా నిలిచినందుకు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలలో విద్యార్థులు వివిధ నృత్య కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# విద్యా రంగాన్ని బలోపేతం చేయాలి

## టీఆర్టీఎఫ్ నేతలకు హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి సూచన

చార్మినార్, మేజర్ న్యూస్ : విద్యారంగాన్ని బలోపేతం చేయాలని హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి చెప్పారు. సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) అధ్యక్షుల ప్రధాన కార్యదర్శులు డాక్టర్ శ్రీవాటి శ్రీనాథ్, డాక్టర్ ఎస్ విజయభాస్కర్ లు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి అభినందనలు తెలిపి మెమొంటోను ప్రధానం చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, హైదరాబాద్ లో విద్యాభివృద్ధికి తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.ప్రభుత్వం విద్యారంగానికి ఇతోధికంగా కృషి చేస్తున్నదని దానికి ఉపాధ్యాయుల సంపూర్ణ సహాయ సహకారాలు అవసరమని చెప్పారు. హైదరాబాద్ జిల్లాలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలనీ సూచించారు.డాకర్ శ్రీనాథ్, డాక్టర్ విజయభాస్కర్ లు మెమొంటో ద్వారా అభినందనలు తెలిపినందుకు కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.



# కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి : బృంగి గోవర్ధన్



కొంపల్లి మేజర్ న్యూస్ : కొత్త పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనీ బృంగి గోవర్ధన్ కోరారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రిటైర్డ్ పోలీస్ అధికారులు అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని సోమవారం ఉదయం అధ్యక్షులు బృంగి గోవర్ధన్ అదక్షతన నిర్వహించారు. ఈ సమావేశం అనంతరము సభ్యులు అందరు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెడుతున్న కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాల్సిందిగా కోరుతూ మెమొరాండం ఇచ్చారు. అలాగే అసోసియేషన్ కు ఆఫీస్ నిర్మాణము గురించి స్థలము మంజూరు చేయవలసినదిగా జాయింట్ కలెక్టర్ ని కోరారు.

# శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో పనిచేస్తాం

## రవి ప్రసాద్ గౌడ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివస్) సందర్భంగా బౌద్ధనగర్ డివిజన్‌లో ఏర్పాటుచేసిన చిత్రపటానికి నివాళులర్పిస్తూ వారి ఆశయాలు కనుగుణంగా పనిచేస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు. సాంస్కృతిక, ఆర్థిక జాతీయవాదమే పునాదిగా భారతీయ సనాతన ధర్మరక్షణే ధ్యేయంగా భారతీయ జన సంఘ్‌ను స్థాపించిన మార్గదర్శి శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని రవి ప్రసాద్‌గౌడ్ తెలిపారు. అకండ భారతమే ఆదర్శంగా దేశ ప్రజల సంఘటితమే సిద్ధాంతంగా పనిచేసిన కర్మశీలి! ఎక్ దే శ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహి చలేగా అని నినదించిన ధైర్యశాలి! పటిష్ట జాతీయ భావజాల నిర్మాణమే పరమావధిగా తన జీవితాంతం హైందవ సాంస్కృతిక వికాసం కోసమే కృషి చేసిన నిత్యయ చైతన్య శీలి డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని రవి ప్రసాద్ కూడా తెలిపారు. బలిదాన్ దివాస్ సందర్భంగా ఆ మహనీయునికి వినమ్ర శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వి.ఎస్. రాజు శ్యామ్, సందీప్, కుమార్, సురేష్, ఉమాపతి నీలేష్, సుబ్బారావు, ఎడ్ల సత్తి రాజు, బట్టల శీను, గుణాకర్, కనకరాజు, రమణ, బాబురావు, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతంపై రామేశ్వర్ గౌడ్ దృష్టి




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో బీ సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆదేశాలతో తనయుడు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తిగుళ్ళ రామేశ్వర్ గౌడ్ సోమవారం అడ్డగుట్టలో గులాబీ శ్రేణులతో సమావేసమావేశం అయ్యారు. పార్టీ స్తితి గతులపై చర్చించారు. పార్టీకి పూర్వవైభవం కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న అడ్డగుట్టకు చెందిన పార్టీ సీనియర్ నాయకుడు ఇస్మాయిల్ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి ధైర్యం చెప్పారు. ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్ని విధాల అండగా ఉంటామని హామీనిచ్చారు. అనంతరం మూడురోజుల క్రితం పితృవియోగం పొందిన తార్నాక డివిజన్, మణికేశ్వర్ నగర్ కు చెందిన పార్టీ నాయకుడు ప్రశాంత్ ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి తండ్రి పురుగుల స్వామి మృతి పట్ల సంతాపం ప్రకటించి అన్ని విధాల అండగా ఉంటామని హామీనిచ్చారు.

# విశ్వకర్మ యువ యాత్ర విజయవంతం



ముషీరాబాద్,మేజర్‌న్యూ : విశ్వకర్మ యువ యాత్ర విశ్వకర్మ నాలెడ్జ్‌సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ట్యాంక్‌బండ్ శ్రీమద్విరాట్‌పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం నుండి శ్రీశైలం వరకు బైక్‌ర్యాలీ ప్రారంభమైంది. ఈ బైక్‌ర్యాలీని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి లాంఛనంగాప్రారంభించారు. ఈ కార్యక్రమం నాలెడ్జ్‌సెంటర్ వ్యవస్థాపకులు విశ్వనాధుల పుష్పగిరి,సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, కిరణ్ ,కుందారం గణేషాచారి,కోలె జగన్నాధం,సంజయ్,తెలంగాణ ఉద్యమ గాయకుడు దరువు అంజన్న,కూరెళ్ళ శివరాం, సొల్లేటి ప్రభాకరాచారి,గజ్జెల శ్రీనివాసాచారి,బి.శివకుమార్, కమ్మరి మహేశ్,పోలోజు లోకేశ్‌చారి,వడ్ల కమలాకరాచారి,ఇడుకోజు నరేశ్‌చారి, పోలోజు కార్తీక్‌చారి తదితరులు పాల్గొన్నారు.ఈ యువయాత్ర విజయవంతం అయ్యిందని,యాత్ర శ్రీశైలం చేరుకుందని,దారి పొడవునా విశ్వకర్మ సమాజం స్వాగతం పలికి యాత్రను విజయవంతం చేసింద ని పుష్పగిరి పేర్కొన్నారు.

## పేదప్రజలకు సేవలు అందిచడం లో తృప్తి ఎంతో ఆనందనిస్తుంది : హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

### బస్తీ బాలల కోసం రాధికా ఛారిటబుల్ ట్రస్ట్ “ది ఫ్లీ మార్కెట్ - 2025” నిర్వహణ





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: పేదప్రజలకు సేవలు అందిచడం లో తృప్తి ఎంతో ఆనందాన్నిస్తుందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. ఆదివారం యూసఫ్ గూడ కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో రాధికా టంగుటూరు స్థాపించిన రాధికా ఛారిటబుల్ ట్రస్ట్ “ది ఫ్లీ మార్కెట్ %-% 2025” ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ రాధికా ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమన్నారు. రాధికా ఛారిటబుల్ ట్రస్ట్ (ఆర్‌సిటి) యూసుఫ్‌గూడ, బోరబండ, ఫిల్మ్ నగర్, శ్రీనగర్ కాలనీ, ఎర్రగడ్డ, చార్మినార్ లోని ముంగటి ప్రాంతాల నుండి వచ్చిన బస్తీ బాలలు కుటుంబాలకు సహాయం అందించే లక్ష్యంతో “ది ఫ్లీ మార్కెట్ %-% 2025” అనే ప్రత్యేకమైన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగింది. ఇక్కడ సుమారు 1,500 మంది పాల్గొన్నారు. బాలలు, వారి తల్లిదండ్రులు సహా, ఈ కార్యక్రమం నుండి ప్రయోజనం పొందేందుకు సమావేశమయ్యారు. ఫ్లీ మార్కెట్ కార్యక్రమంలో భాగంగా, బట్టలు, బొమ్మలు, స్టేషనరీ, నిత్యావసర ఉచితంగా పంపిణీ చేయబడ్డాయి. బాలల కోసం ఆనందకరమైన వాతావరణాన్ని సృష్టించేందుకు, ప్రత్యేక ఆటలు మరియు వినోద కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి, ఇవి చిన్నారుల ముఖాలపై చిరస్థాయిగా నవ్వులు తెప్పించాయి. అంతేకాకుండా, వేదిక వద్ద ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించబడింది, ఇక్కడ 600 మంది వ్యక్తులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి త్వరలో కంటి గాజులు పంపిణీ చేయబడతాయి. ఈ కార్యక్రమానికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు దీపక్ రెడ్డి, గౌతమ్ రావు తదితరులు పాల్గొన్నారు. రాధికా ఛారిటబుల్ ట్రస్ట్ సమాజ ఉద్ధరణ కోసం అర్థవంతమైన సామాజిక కార్యక్రమాల ద్వారా కట్టుబడి ఉంది. ఈ కార్యక్రమాన్ని ఘన విజయం చేసిన అన్ని వాలంటీర్లు, స్పాన్సర్లు, సహాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## హైదరాబాద్ ప్రగతి నగర్‌లో శాన్‌ఫోర్ట్ గ్రూప్ 4వ ప్రీస్కూల్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లో ప్రగతి నగర్‌లో పనిచేస్తున్న నాల్గవ ప్రీస్కూల్ శాఖను ప్రారంభించడంతో శాన్‌ఫోర్ట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రారంభ బాల్య విద్యలో తన ఊపును బలోపేతం చేస్తూనే ఉంది. ఈ విస్తరణ తెలంగాణలో బ్రాండ్ వారసత్వాన్ని మరింత పెంచుతుంది, ఈ ప్రాంతంలోని అదనపు కుటుంబాలకు ప్రపంచ స్థాయి ప్రారంభ అభ్యాస అనుభవాలను అందిస్తుంది. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.కె. మాట్లాడుతూ, “హైదరాబాద్‌లో మా ఉనికిని విస్తరించడానికి మేము సంతోషిస్తున్నాము. ప్రగతి నగర్ ఒక అభివృద్ధి చెందుతున్న ప్రగతిశీల సమాజం, ఇక్కడి కుటుంబాలకు ప్రపంచ ఆవిష్కరణలను భారతీయ విలువలతో మిళితం చేసే ప్రీస్కూల్‌ను అందించడానికి మేము గర్విస్తున్నారు ఇది నగరంలో మా నాల్గవ కేంద్రం – ఖచ్చితంగా చివరిది కాదు” అని సాన్‌ఫోర్ట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపకుడు %డ% ఛైర్మన్ రాథోడ్ అన్నారు. శాన్‌ఫోర్ట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సహ వ్యవస్థాపకురాలు %డ% డైరెక్టర్ కవితా రాథోర్ ఇలా మాట్లాడుతూ , “ప్రతి శాన్‌ఫోర్ట్ కేంద్రం ప్రేమ శ్రద్ధతో నిర్మించబడింది, కానీ ఇది ప్రత్యేకంగా ప్రత్యేకమైనది. సందర్శించే తల్లిదండ్రుల నుండి మాకు ఇప్పటికే అందిన వారి అభిప్రాయం చాలా సానుకూలంగా ఉంది. ఉత్సాహంగా వారి పిల్లల అభ్యాస ప్రయాణంలో భాగం కావడం మాకు గౌరవంగా ఉంది.” టచ్ ‘ఎన్’ లెర్న్ టెక్నాలజీని ఇటీవల, బాల్య విద్యలో ఆగ్మెంటెడ్ రియాలిటీ మాడ్యూళ్లను ప్రవేశపెట్టినందుకు గుర్తింపు పొందింది. ప్రీస్కూల్ అభ్యాసంలో దాని ఆవిష్కరణకు శాన్‌ఫోర్ట్ 90 కి పైగా జాతీయ అంతర్జాతీయ అవార్డులను గెలుచుకుందన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులను నియంత్రించండి : ఆమ్ ఆద్మీ పార్టీ విజ్ఞప్తి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో అధిక ఫీజులు వసూలుచేస్తూ దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన ,క్ర్య%ఖ%లు తీసుకొని, అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలని అలాగే విద్య హక్కు చట్టం తక్షణమే అమలు చేసి ప్రైవేట్ పాఠశాలలలో నిరుపేద విద్యార్థులకు 25% సీట్లు కేటాయించేందుకు వెంటనే చెర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నేతలు ఎండి. సోహైల్, డా. లక్ష్య నాయుడు, సలావుద్దీన్ లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి లో డిప్యూటీ కలెక్టర్ కు విజ్ఞప్తి చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లేకపోవడంతో విద్యార్థులు తల్లితండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు ఆశ్రయిస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు తోపాటు డొనేషన్లు, వార్షిక ఫీజులు, స్కూల్ డ్రెస్ లు, పుస్తకాలు వంటివి బలవంతంగా అంటగట్టి దోపిడీకి గురిచేస్తున్నారని తెలిపారు. దింతో విద్యార్థులు తల్లితండ్రులపై మోయలేని తీవ్ర ఆర్థిక భారం పడుతుందని చెప్పారు. సకాలంలో ఫీజులు చెల్లించలేకపోతే స్కూళ్ల నుండి వెళ్లగొట్టడం, హాల్ టికెట్లు, టిసి లు ఇవ్వకపోవడం వంటి దుర్మార్గపు చేర్యాలకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. విద్యార్థులు హక్కుల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం పుర్తిగా విఫలమైందని అన్నారు. విద్య హక్కు చట్టం సమర్థవంతంగా ఎందుకు అమలు చేయడంలేదని వారు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులను నియంత్రించాలని, విద్య హక్కు చట్టం అన్ని ప్రైవేట్ పాఠశాలలలో అమలు చేయాలనీ వారు డిమాండ్ చేసారు.



## ప్రత్యేక సమీక్ష సమావేశం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బీజేపీ రాష్ట్ర కార్యాలయం లో ఒక ప్రత్యేక సమావేశం జరిగింది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జి సునీల్ బన్సల్ , అభయ్ పాటిల్, తెలంగాణ సంస్థాగత ముఖ్య కార్యదర్శి చంద్ర శేఖర తివారి వారి నేతృత్వం లో రాబోయే రోజుల్లో తెలంగాణ లో బీజేపీ అనుసరించాల్సిన అంశాల మీద కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీ లో బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి, మాజీ శాసన మండలి సభ్యులుఎన్. రాం చందర్ రావు, ఇతరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు శ్రీ సత్యసాయి స్కిల్ డెవలప్‌మెంట్ సదావకాశం

### ఉచితంగా డేటా ఇంజనీర్ కోర్సు, ప్లేస్మెంట్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నిరుద్యోగ యువత కోసం శ్రీ సత్యసాయి స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా ఉచిత డేటా ఇంజనీర్ కోర్సును అందిస్తున్నట్లు సేవా సంస్థ సోమవారం ప్రకటించింది. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, ఈ కోర్సుకు 2022-25 మధ్య బిఎస్సీ, ఎంఎస్సీ, బీ.టెక్, ఎం.టెక్, లేదా ఎంసీఏ పూర్తిచేసిన పట్టభద్రులు అర్హులని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు బేసిక్, అడ్వాన్స్‌డ్ పైథాన్, ఎస్ క్యూఎల్, బీఐ టూల్స్‌తో పాటు సాఫ్ట్ స్కిల్స్‌లో 90 రోజుల పాటు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. తరగతులు హైదరాబాద్‌లోని సత్యసాయి స్కిల్ సెంటర్‌లో ఆఫ్‌లైన్‌లో జరుగుతాయని, కోర్సు పూర్తయిన తర్వాత ప్లేస్‌మెంట్ సహాయం కూడా అందిస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు %షఃష.ఒవ్ప్త్రబ.ఖఱ% లో నమోదు చేసుకోవచ్చున్నారు. ఇతర పూర్తి వివరాలకు ఫోన్ : 9052372023 లో సంప్రదించాలన్నారు.

## మున్నూరు కాపు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోతుల రాజేందర్ నియామకం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మున్నూరు కాపు ( పటేల్ ) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గా పోతుల రాజేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య చేతుల మీదుగా సోమవారం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం కోసం నిరంతరం పనిచేస్తామన్నారు. సంఘ అభివృద్ధి కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు. నాపై నమ్మకం ఉంచి నాకు పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## చిత్రపురి పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ




హైదరాబాద్, మేజర్ న్యూస్: చిత్రపురి పబ్లిక్ స్కూల్ లో ప్రెసిడెంట్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సెక్రటరీ దొర సహకారరాతో ప్రారంభ ఆరంభంలోనే ప్రిన్సిపాల్ బిందు పర్యవేక్షణ లో ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ అందించారు. ఆదివారం సెలవు రోజున కూడా నర్సరీ నుండి 5 %ష్ర% క్లాస్ వరకూ టీచర్లకు పబ్లిషర్స్ నుండి నిష్ణాతులైన వారు వచ్చి మన స్కూల్ లోనే ఆయా టీచర్లకు స్పెషల్ గా కూలంకషంగా ట్రైనింగ్ ఇప్పించారు. స్కూల్ విద్యార్థుల మంచి భవిష్యత్ గురించి ఇంతటి ప్రత్యేక కార్యక్రమం తీసుకున్నందుకు, అలాగే ఎన్నో కార్యక్రమాల ఆలోచనల ప్లానింగ్ తో విద్యార్థుల ఉన్నతికి అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ బిందు కి ప్రెసిడెంట్ అనిల్ కుమార్, సెక్రటరీ దొర, ఇంచార్జ్ కొంగర రామకృష్ణ ప్రసాద్ ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ రచించిన ప్రజల కథే నా ఆత్మ కదా పుస్తకాన్ని దత్తాత్రేయ చేతులు మీదుగా అందుకున్న బీజేపీ ఓబీసీ మోర్చా స్టేట్ ట్రెజరర్ తాత రవి. జూబ్లీహిల్స్/మేజర్ న్యూస్



# ప్రజల సమస్యలు పరిష్కార దిశగా ప్రజావాణి కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పకక హాజరు కావాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె పాల్గొని అర్జీదారులనుంచి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ప్రజావాణిలో అనేకక సమస్యలపై అందించే దరఖాస్తులను జిల్లా అధిఎకారులు శాఖల వారిగా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారిగా ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్షా చేస్తూ వచ్చే సోమవారం నాటికి పరిష్కరించి,ప్రజావాణిలో రివ్యూ ,చేయడం జరుగుతుందని ఆమె సూచించారు. ప్రజలనుంచి మొత్తం 124 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని,సంబంధిత అధికారులు వాటిని తక్షణమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రజావాణికి వీల్ చైర్‌మీద వచ్చిన ఓ వికలాంగ వృద్ధ మహిళ, నేరుగా కలెక్టర్‌ను కలిసేందుకు ప్రయత్నింగా, అందుకు జిల్లా కలెక్టర్‌యే స్వయంగా వేదికనుంచి కిందికివచ్చి, వికలాంగురాలినుంచి అర్జీని స్వీకరించారు. జిల్లా కలెక్టరేట్‌లో పర్యావరణ హిత ధృక్పథంతో కలెక్టరేట్‌లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రజావాణి సమావేశంల్లో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ళ స్థానంలో స్టీల్ వాటర్ బాటిళ్లను వినియోగించడం ప్రారంభించారు. ఇదిలా ఉండగా జిల్లా ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న నిశితా గుండెపోటుతో మృతి చెందడంతో ఆమెకు ఘనంగా నివాళులు అర్పించి,రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు కదిరివన్ పలని,జి. ముకుందరెడ్డి, ఆర్డీవోలు కె. రామకృష్ణ, పి. సాయిరాం,జిల్లా అధికారులు, జి. ఆశన్న,కోటాజీ,సి.పి.ఓ. డా. సురేందర్, డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. వెంకటి, ఇన్‌ఛార్జీ డి.ఆర్.ఓ. శ్రీధర్,ఏ.వో. కలెక్టరేట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ముమ్మరంగా ఏ.ఎల్.ఓ కార్యక్రమాలు చేపట్టాలి

## అధికారులను ఆదేశించిన కమిషనర్ ఆర్.వి.కర్ణన్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) :దోమల నివారణకు ముమ్మరంగా ఏ.ఎల్.ఓ కార్యక్రమాలు చేపట్టాలని కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. అడిషనల్, జోనల్ కమిషనర్ లు, ఆయా విభాగాల హెచ్.ఓ.డి లతో సోమవారం ఉదయం దోమల నివారణ, శానిటేషన్, కోర్టు కేసుల పై కమీషనర్ సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ... ఆయా జోన్ లలో ఎంటమాలజీ లో పనిచేస్తున్న సిబ్బంది ఏ.ఎల్.ఓ కార్యక్రమాలు చేయకుండా ఇతర విధులు కేటాయించినట్లు తెలిసినందున వారిని ఏ.ఎల్.ఓ కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని జోనల్, డిప్యూటీ కమిషనర్ లను ఆదేశించారు. చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్క వలన దోమల ఉత్పత్తి ఎక్కువయ్యే అవకాశం ఉంటుందని, గుర్రపు డెక్క తొలగింపునకు ప్రణాళిక తయారు చేయాలని అడిషనల్ కమీషనర్ లేక్స్ ,హెల్త్ ను ఆదేశించారు. పరిశుభ్రత పై నగరంలో చేపడుతున్న ముందస్తు వర్షాకాల శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ ను మరిన్ని రోజులు కొనసాగించాలని ఏ.సి శానిటేషన్ ను ఆదేశించారు. వార్డు లోని మిగిలిపోయిన కాలనీలలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రత్యేక డ్రైవ్ యొక్క ప్రగతి పై శానిటేషన్ ఏ.సి ని వివరణ కోరారు. ఈ సందర్భంగా ఏ.సి శానిటేషన్ రఘు ప్రసాద్ మాట్లాడుతూ... ఈ నెల 3వ తేదీ నుండి 25 తేదీ వరకు ముందస్తు వర్షాకాలం శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ ఇప్పటి వరకు 120 వార్డులో పూర్తయ్యాయని, 3900 టన్నుల సి అండ్ డి వేస్ట్, 5400 టన్నుల చెత్త ను తొలగించినట్లు వివరించారు. ఒక్కొక్క వార్డులో ఇంకా మిగిలి పోయిన కాలనీల కోసం ఈ నెల 26వ తేదీ నుండి మరో 20 రోజుల పాటు అనుమతిస్తే నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామని కమీషనర్ ను కోరారు. కోర్టు కేసుల పై దృష్టి సారిం చాలని, జోనల్ కమీషనర్ లు ఈ విషయంలో కోర్టు కేసులకు సంబంధించి వెను వెంటనే రిప్లై పంపించాలని ఆదేశించారు. కోర్టు కేసులకు సంబంధించిన జోనల్ కమీషనర్ స్థాయిలో ఒక నోడల్ అధికారి నియమించుకుని ఎప్పటికప్పుడు కేసుల పై రిప్లై పంపించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డిప్యూటీ కమీషనర్ రిప్లై పంపించే సందర్భంగా సంబంధిత జోనల్ కమీషనర్ ఆమోదంతో కోర్టుకు పంపించాలని సూచించారు. అవసరమైన సహాయం కోసం హెడ్ ఆఫీస్ లో ఏ సి లీగల్ ను సంప్రదించాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు.

# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజల సమస్యలు పరిష్కరించి వారికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నానని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ అన్నారు.సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీ విహార్ ఫేజ్ 2 లో కాలనీ వాసులతో కలిసి అవుట్ లెట్ సమస్యను జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఔట్ లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని, ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన,కుంచించుకోపోవడం వలన కాలనీలో అనంతరం భాగ్యలక్ష్మి నగర్ కాలనీలో ఎమ్మెల్యే స్థానిక కాలనీ వాసులతో కలిసి పర్యటించారు.కాలనీలో యూజీడీ,విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు కాలనీ విజ్ఞప్తి చేశారు. కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు పీఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు.. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని,దీనికి శాశ్వత పరిష్కారంగా ఔట్ లెట్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, డ్రైనేజీ మ్యాన్ హోల్ లను మరమ్మత్తులు చేపట్టి ఇబ్బంది లేకుండా చూడాలని, తిరిగి పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ఎయిర్ టెక్ మిషన్ ద్వారా ప్రతి మ్యాన్ హోల్ లో చెత్త చెదారం లేకుండా పూడిక తీసి, నీటి ప్రవాహం సాఫీగా సాగేల చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం నరేందర్, మేనేజర్ అభిషేక్ మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, నాయకులు మారబోయిన రాజు యాదవ్,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,మంత్రి ప్రగడ సత్యనారాయణ, పద్మారావు, సత్యనారాయణ లక్ష్మీ విహార్ ఫేస్2 కాలనీ ప్రెసిడెంట్ రవీంద్ర ప్రసాద్ దూబే, వైస్ ప్రెసిడెంట్ గురుదత్తు, జాయింట్ సెక్రటరీ రఘువీర్ ట్రెజరర్ నరసింహారావు, విద్యాసాగర్, రవి,భాగ్యలక్ష్మి నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## లష్కర్ జాతరకు ముఖ్యమంత్రికి ఆహ్వానం పలికిన మంత్రులు



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో బీ జూలై 13న జరుగనున్న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారి బోనాల జాతరకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సచివాలయంలోని కార్యాలయంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ అర్చకులతో కలసి ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేద మంత్రోచ్ఛరణలతో ఆలయ ప్రధాన అర్చకులు రామ తీర్థ శర్మ మరియు అర్చకులు ప్రవీణ్ కుమార్ ఆశీర్వచనాలు అందించారు.

## పద్య నాటకాలు తెలుగు సంస్కృతికి ప్రతీకలు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపద్య నాటకాలు తెలుగు సంస్కృతికి ప్రతీకలు అని, ఈ నాటకాలను ఇప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాలలో గ్రామ గ్రామాన ప్రదర్శిస్తున్నారని సత్య సాయి సేవా సమితి ప్రతినిధి కూచిమంచి సత్యనారాయణ మూర్తి అన్నారు. హైదరాబాద్ అలకాపురి శ్రీ శృంగేరి శంకర మఠంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతి శాఖ సౌజన్యంతో మరదాసు రామ్మోహన్‌రావు నిర్వహణలో జరిగిన శ్రీ కృష్ణ రాయభారం నాటకానంతరం సభకు ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సభలో మరో అతిధి సాహితీ కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు మాట్లాడుతూ తిరుపతి వెంకటకవులు రచించిన పాండవోద్యోగం నాటకానికి వంద సంవత్సరాలు నిండినప్పటికి ప్రజాదరణ ఏ మాత్రం తగ్గలేదని పల్లె ప్రజలలు నేటికి ఆ నాటకంలోని పద్యాలను వల్లె వేస్తుంటారని పేర్కొన్నారు. ఆ నాటకంలోని ప్రధాన ఘట్టమైన శ్రీ కృష్ణ రాయభారంలోని నటులను వారు బహుపాత్రలు న టించిన వారని, ఎంతో పేరు, ప్రఖ్యాతలు గడించిన వారని కీర్తించారు. మరో అతిధి మల్లికార్జునుడు తెలుగు భాషలో పద్య నాటకంలో ఉన్న ప్రాధాన్యతను వివరించారు. ఈ సభలో సీనియర్ కళాకారులు నాగరాజు, హరనాథ్, రిటైర్డ్ టీచర్ మాధవశర్మ, సోమర స్వామి చౌదరి సభలో పాల్గొన్నారు. ఈ నాటకంలో శ్రీ కృష్ణుడుగా బి. నారాయణ స్వామి, దుర్యోధనుడుగా మంతోజు సాల్వాచారి, కర్ణుడుగా మల్లాది వెంకటరమణ, వికర్ణుడుగా అరికట్ల వెంకటేష్, ధృతరాష్ట్రుడుగా వి.ఎల్. నరసింగరావు, భీష్ముడుగా పి.వి. రమేష్‌బాబు, ద్రోణుడుగా మరదాపు రామ్మోహన్‌రావు, అశ్వత్థామగా పులిగడ్డ మంగపతిరావు, వారి వారి పాత్రలను రసవత్తరంగా పోషించి నాటకాన్ని రక్తి కట్టించారు. ఈ నాటకానికి నామా చంద్రబాబునాయుడు సంగీతం అందించగా భాపనపల్లి పరమేశ్వర్ మేకప్ నిర్వహించారు. మల్లాది వెంకటరమణ ఆధ్వర్యంలో ఈ నాటకాన్ని రసజ్ఞుల మన్ననలు పొందేలా నిర్వహించగా మల్లాది సాయి హరీష్ వారికి సహకారాన్ని అందించారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# జలమండలిలో ఉద్యోగసంఘాల గుర్తింపు ఎన్నికలు నిర్వహించండి

## - ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ %డ% సేవరజ్ బోర్డు లో చట్టం ప్రకారం ఉద్యోగసంఘాల గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హెచ్ఎండబ్ల్యూడబ్ల్యూ %డ% ఎస్.బి కాంగారు యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి జలమండలి ఎండి అశోక్ రెడ్డి కు విజ్ఞప్తి చేసారు. ఖైరతాబాద్, జలమండలి కార్యాలయంలో సోమవారం జలమండలి ఎండి అశోక్ రెడ్డి ను కలిసి జలమండలి ఉద్యోగసంఘాల ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు డిమాండ్లపై మొగుళ్ళ రాజి రెడ్డి తోపాటు వర్కింగ్ ప్రెసిడెంట్ కె. రామరాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ బి. భూమయ్య, కార్యవర్గసభ్యులు శ్రీనివాస్ తదితరులు
వినతి పత్రం అందజేశారు. చట్ట ప్రకారం అర్హులైన యూనియన్లతో చేర్చలు జరపాలని, ప్రతి ఉద్యోగికి కొత్త గుర్తింపు కార్డులు జారీ చేయడంతోపాటు, ఓటర్ లిస్టులను సవరించాలని, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ నం. 2873 ( రెండు గ్రూపుల వివాదంతో ) కోర్టులో ఉన్నందున, 2873 యూనియన్ ను ఎలక్షన్ / బోర్డు లో పరిగణలోకి తీసుకొనకూడదని అన్నారు. జలమండలిలో క్రిందిస్థాయి ఉద్యోగుల ప్రమోషన్లు, సర్కిల్ -1, మరియు బోర్డు లెవెల్లో ఆర్డర్స్ ఇచ్చే ప్రక్రియలో ఉన్నందున, ప్రమోషన్ల ప్రక్రియ ముగిసిన తరువాత ఎన్నికలు నిర్వహించాలని, జాయింట్ కమీషనర్ అఫ్ లేబర్ మరియు రిటర్నింగ్ ఆఫీసర్ ఇచ్చినటువంటి ఎలక్షన్ నోటీసులో డేట్ అఫ్ రెకొనింగ్ 01-10-2024 అని పేర్కొని దాదాపు 8 నెలలు అయింది, ఈ 8 నెలల్లో దాదాపు 500 మంది ఉద్యోగులు రిటైర్మెంట్ కాగా చాలా మంది ఉద్యోగులు చనిపోయినారని తెలిపారు. ఎన్నికలు నిర్వహించే ముందే సవరించిన ఉద్యోగుల కొత్త ఓటర్ లిస్టు విడుదల చేయాలనీ, ఎలక్షన్ నోటీసులో పేర్కొన్నట్లుగా, ఎంప్లాయిస్ యూనియన్ రిజిస్టర్ నం. 2873 మీద రెండు గ్రూపులు రిటర్న్స్ సబ్మిట్ చేసినవని పేర్కొన్నప్పటికీ, ఎలక్షన్ మీటింగుకి రెండు గ్రూపులను పిలవడంవల్ల గందరగోలానికి దారితీసి మీటింగ్ జరగకుండా, ఎజెండా చేర్చకు రాకపోవడం లేబర్ డిపార్ట్మెంట్ కారణం అని, ఇది ఐ. డి యాక్ట్ కి / లేబర్ రూల్స్ కి విరుద్ధమని తెలిపారు. ఎలక్షన్ మీటింగ్ కంటే ముందే, ఎంప్లాయిస్ యూనియన్ రిజిస్టర్ నం. 2873 సమస్య పరిష్కరించి మీటింగ్ నిర్వహించాలని లేదా బోర్డు లెవెల్ లో 2873 యూనియన్ ని బహిష్కరించి, చట్టబద్ధంగా ఉద్యోగసంఘాల గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ జలమండలి ఎన్నికల సమస్యలను కార్మిక శాఖ కమీషనర్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు మొగుళ్ళ రాజి రెడ్డి మీడియా కు తెలిపారు.

## ఆర్ కె నగర్ లో రూ 40 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆర్ కె నగర్ లో దాదాపు 40 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పను మల ను సోమవారం కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..ప్యాచ్ వర్క్స్ తరహాలో చేపట్టనున్న ఈ పనులలో ఆర్. కె నగర్, శ్రీకృష్ణ నగర్, బలరాంనగర్ తదితర కాలనీ లలో మిగిలిన చిన్న రోడ్లను కూడా పూర్తి చేయనున్నమని తెలిపారు. దీంతో ఆర్ కె నగర్ లో దాదాపు సీసీ రోడ్లు పూర్తి అయిన ట్లేనని చెప్పారు. ఆర్ కె నగర్ కాలనీని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామన్నారు. అనంత రం ఆయన, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి, సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్, రమేష్, వాటర్ వర్క్స్ మురళి, ఎస్ఎఫ్ఏ వసంత, కాంట్రాక్టర్ రవి, కాలనీవాసులు ప్రభాకర్, శాస్త్రి, హరినాథ్, పుల్లారావు, సంప త్, వేణు, ప్రకాశన్ గణేశన్, శాస్త్రీ,సంపత్, మల్లేష్, బీజేపీ నాయకులు శ్రీధర్, హరీష్, నందుయాదవ్, సూరజ్ సింగ్, నాని, శ్రీనివా స్, వేణుయాదవ్, సాయిపటేల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజాశ్రీనివాసానగర్‌లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ పరిధిలోని రాజాశ్రీనివాసానగర్ కాలనీలో సోమవారం వర్షాకాల ముందస్తు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ పాల్గొని పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బంది జ్యోతినగర్ నుండి ఈ కాలనీకి వచ్చే మరుగునీటి కాలువ పరివాహక ప్రాంతంలో చెత్తాచెదారం, మట్టి కుప్పలు, ఇసుకమేటలు, ప్లాస్టిక్ వంటివి ఓపెన్ నాలాలోకి పోకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ప్రజలు రోడ్లపైన, మురుగునీటి కాలువలలో ప్లాస్టిక్ సంబంధించిన చెత్తా చెదారం పారవేయ వద్దని కోరారు. మీ ఇళ్లలోని చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్ కు మాత్రమే ఇవ్వాలని కోరారు. బహిరంగ ప్రదేశాలు, రోడ్లపైన చెత్త వేస్తే అవి వర్షానికి నాలాలోకి వెళతాయని, పైనుండి వచ్చే వరదకు కింది ప్రాంతాలు మొత్తం జలమయమై, ప్రజలు ఇబ్బం దులు పడతారని తెలిపారు. పారిశుధ్య సిబ్బంది ప్రధాన రహదారిలో ఉన్న బవార్చి హోటల్ నుండి పవన్ మోటార్స్ వరక ముందస్తుగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారని ఆమె తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పారిశుధ్యం మెరుగు పడుతుందని, ఇందుకు చొరవ చూపిన జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ జి.రాజుకి కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ చింత శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, , జి.నర్సింగ్ రావు, అలీ, నవాజ్, చిట్టిబాబు, ప్రభాకర్, స్వప్న, భాగ్యరేఖ తదితరులు పాల్గొన్నారు

## దేశంలోని చిన్న వ్యాపారవేత్తలకు వాహన ఫైనాన్సింగ్ సులభతరం

### - మహావీర్ ఫైనాన్స్ రూ. 200 కోట్ల నిధుల సేకరణ




హైదరాబాద్ , మేజర్ న్యూస్: వాడిన వాణిజ్య, ప్రయాణిక వాహనాల రుణాల్లో నైపుణ్యం కలిగిన చెన్నై కేంద్రంగా ఉన్న ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ అయిన మహావీర్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్, ?200 కోట్ల నిధులను సమీకరించి నట్లు ఈ రోజు ప్రకటించింది. ఈ రౌండ్‌కి ఎలేవేషన్ కాపిటల్ నాయకత్వం వహించగా, ఇప్పటికే ఉన్న పెట్టుబడిదారులు అయిన బనియన్ ఫైనాన్స్, ఫస్ట్ బ్రిడ్జి కాపిటల్ ఇందులో పాల్గొన్నారు. ఈ పెట్టుబడి మహావీర్ ఫైనాన్స్ బలమైన వ్యాపార నమూనా, నైపుణ్యాలపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూపుతుందని మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ దూగర్ సీఎఫ్ఓ డిప్యూటీ ఎండీ ప్రవీణ్ దూగర్ అన్నారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి, కర్ణాటక రాష్ట్రాల్లో 80కి పైగా బ్రాంచ్‌లు నిర్వహిస్తూ, 20,000ం యాక్టివ్ కస్టమర్లకు సేవలు అందిస్తోందన్నారు. సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ దూగర్ సీఎఫ్ఓ డిప్యూటీ ఎండీ ప్రవీణ్ దూగర్ నేతృత్వం వహిస్తున్నారు. సిఇఓ దీపక్ దూగర్ మాట్లాడుతూ భారతదేశంలో బ్యాంకింగ్ సేవలు అందని వర్గాలకు నాలుగు దశాబ్దాలుగా మేము అందించిన సేవలకు ఇది గుర్తింపుగా భావిస్తున్నాం. సిఎఫ్ఓ ప్రవీణ్ దూగర్ మాట్లాడుతూ చిన్న వ్యాపారాలు మరియు మొదటి సారి వాహనం కొనుగోలు చేయాలనుకునే కస్టమర్లను మేము శక్తివంతంగా తయారుచేయడమే మా ప్రధాన లక్ష్యం. ఎలేవేషన్ కాపిటల్ భాగస్వామి మృదుల? అరోరా మాట్లాడుతూ భారతదేశంలో ఫైనాన్షియల్ సర్వీసుల ప్రాప్తిని విస్తరించడం చిన్న రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్ల అవసరాలను అవగతం చేసుకోవడం లక్ష్యంమన్నారు. సంస్థ 40కి పైగా రుణదాతలతో సంబంధాలను ఏర్పరచుకుందని తాము విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

## స్థిరమైన ప్రయాణానికి దిశానిర్దేశం చేస్తూ, దేశవ్యాప్తంగా

## కొత్త ఇంటర్‌సిటీ ఎలక్ట్రిక్ బస్సు మార్గాలతో తన సేవలను మరింత విస్తరించిన న్యూగో




హైదరాబాద్, మేజర్ న్యూస్ : న్యూగో, గ్రీన్‌సెల్ మొబిలిటీ ఆధ్వర్యంలో, భారతదేశంలోని ప్రముఖ ప్రీమియం ఎలక్ట్రిక్ ఇంటర్‌సిటీ బస్ బ్రాండ్, దేశవ్యాప్తంగా పైగా ఇంటర్‌సిటీ ఎలక్ట్రిక్ మార్గాలను విస్తరించడం ద్వారా ఓ ముఖ్యమైన మైలురాయిని సాధించింది. ఈ విస్తరణ, సున్నా-ఉద్గార , స్థిరమైన ప్రయాణం పట్ల న్యూగో నిబద్ధతను మరింత బలోపేతం చేస్తోంది. ఇది ప్రయాణికులకు సంప్రదాయ బస్సులకు పచ్చదనంతో కూడిన, స్మార్ట్ మరియు మరింత సౌకర్యవంతమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తోంది. ప్రాంతీయ అనుసంధానాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా, న్యూగో ప్రారంభించిన ఈ కార్యక్రమం, దేశవ్యాప్తంగా ఉత్తరం నుండి దక్షిణం వరకు, తూర్పు నుండి పడమటి వరకు కొత్త మార్గాలను ప్రారంభిస్తోంది.
న్యూగో 300కి పైగా పూర్తి ఎలక్ట్రిక్, సున్నా ఉద్గార బస్సులతో దేశవ్యాప్తంగా ముఖ్యమైన నగరాలు మరియు ప్రాంతీయ కేంద్రాలను అనుసంధానించడంలో ముందుంటోంది. సురక్షితమైన, సమయపాలనతో కూడిన మరియు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించడమే న్యూగో యొక్క లక్ష్యం. భారత మార్కెట్లో తన దృష్టిని విస్తరించే ఉద్దేశంతో, పర్యావరణ స్పృహతో కూడిన, నమ్మదగిన ఇంటర్‌సిటీ ప్రయాణానికి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు న్యూగో పలు కొత్త మార్గాలను ప్రారంభించింది. ఈ వృద్ధిలో కీలకమైన ఘట్టంగా, న్యూగో ఢిల్లీ-లక్నో మధ్య భారతదేశంలోనే పొడవైన ఎలక్ట్రిక్ ఇంటర్‌సిటీ బస్సు మార్గాన్ని ప్రారంభించింది, ఇది సుమారు 10 గంటలలో కవర్ చేయబడుతోంది. విస్తరణ గురించి మాట్లాడుతూ, మిస్టర్. దేవేంద్ర చావ్లా, మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, గ్రీన్ సెల్ మొబిలిటీ ఇలా అన్నారు, న్యూగో వద్ద, సౌకర్యవంతమైనంత స్థిరమైన నెట్‌వర్క్‌ను రూపొందించడానికి మేము నిరంతరం కృషి చేస్తున్నాము. ఈ కొత్త మార్గాలతో, మేము భద్రత లేదా నాణ్యతపై ఎటువంటి రాజీ లేకుండా, మరింత మంది ప్రయాణికులకు పచ్చదనంతో కూడిన ప్రయాణ మార్గాలను అందుబాటులోకి తెస్తున్నాము. ఇది ఒక సాధారణ విస్తరణ మాత్రమే కాదు, ఇది సున్నా-ఉద్గార ఇంటర్‌సిటీ రవాణాకు దేశవ్యాప్త ఉద్యమాన్ని ముందుకు నడిపించే ప్రయత్నం.

## భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ పుణ్యతిథి సందర్భంగా నివాళులు అర్పించిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



హైదరాబాద్, మేజర్ న్యూస్: హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, గొప్ప రాజకీయ నాయకుడు, విద్యావేత్త అయిన డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ పుణ్యతిథి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం సోమవారం హైదరాబాద్ రామనగర్‌లోని తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. పుణ్యతిథి సందర్భంగా గవర్నర్ గారు డా. ముఖర్జీ దేశాభిమానం, సమాజంపై చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. దేశానికి ఆయన అందించిన మార్గదర్శకత్వం, విలువల పట్ల ఆయన ఉన్న నిబద్ధత యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు.

## శంషాబాద్ గోశాలని సందర్శించిన సత్యం చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు... ట్రస్ట్ సేవలు నిరంతరం కొనసాగిస్తాం...



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శంషాబాద్ ఎయిర్ పోర్టు దగ్గరలో ఉన్న గగన్ పాడు లోని సత్యం శివం సుందరం గోషాలని, సత్యం చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యం వారు సందర్శించినారు. ఈ సందర్భంగా గోవులకు ఆహారమైన పచ్చ గడ్డి, చిట్టు, తౌడు, బెల్లం, పల్లీలు, అరటిపండ్లు, కూరగాయలు మొదలైనవి అన్ని, గోవులకు ఆహారంగా వాటికి పంచినారు. ఈ సందర్భంగా సత్యం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ సత్యం చారిటబుల్ ట్రస్ట్ సేవలు నిరంతరం కొనసాగిస్తామని చెప్పారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ హిందూ ధర్మంగా, ఇలాంటి సేవా కార్యక్రమంలలో పాలు పంచుకోవాలని అన్నారు. తన వంతు సహాయ, సహకారాలను అందించి, గోవులను, గోసంపదలను సంరక్షించుకోవాలని తద్వారా తమ సంపూర్ణ అభిమానాన్ని చాటుకోవాలని తెలియజేసినారు. అలాగే గోవుల అభివృద్ధికి తగిన తోడ్పాటు చేయాలని వేడుకుంటున్నానని అన్నారు.

నా పిలుపుకి తక్షణం స్పందించి, విరాళాలు ఇచ్చిన వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేసినారు. డబ్బులు సత్యం శివం సుందరం చారిటబుల్ ట్రస్ట్ కి డైరెక్ట్ గా వారి అకౌంట్లోనే పడేటట్లుగా చేసినారు. వీరందరికీ ఆ గోమాతల్లి అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలను, సుఖసంతోషాలను, సుఖశాంతులు విరివిగా ఇవ్వాలని, ఆగోవు పాదాలకు నమస్కరించి వేడుకుంటున్నానని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ట్రస్ట్ నిర్వాహకులు అరవింద్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మినీట్యాంక్ బండ్ పై విగ్రహాలు ఏర్పాటుకు నేను ఏనాడు అడ్డు చెప్పలేదు : కార్పొరేటర్ శ్రవణ్

**- కావాలంటే..నేనే ఆ నేతల విగ్రహాలు ఏర్పాటు చేయిస్తా - ఏడాదిన్నర పాలనలో ఎమ్మెల్యే 'మర్రి' తెచ్చిన నిధులు 'గుండుసున్న'**

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సఫిల్ గూడ...మినీట్యాంక్ బండ్ పై మహానీయుల విగ్రహాలు ఏర్పాటును నేను ఏనాడు అభ్యంతరం చెప్పలేదు..వ్యతిరేకించలేదు.. అని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. ఆదివారం ఆయన మల్కాజిగిరి లోని తన కార్యాలయంలో మాట్లాడుతూ.. గతంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని రజక సంఘం సోదరులు ఏర్పాటు చేయబోతుంటే, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారని తెలిపారు. ఇక్కడ మహనీ యుల విగ్రహాల ఏర్పాటు చేస్తానంటే తాను ఏనాడు అడ్డుకోలేదని,నేను వద్దని అన్నానని నిరూపిస్తే అమ్మవారి ఆలయానికి తడిబట్టల తో వచ్చి ముక్కు నేలకు రాస్తా..! నిరూపించ కుంటే, మీరు ముక్కు నేలకు రాస్తారా ...? ఎమ్మెల్యే గారూ అని కార్పొరేటర్ సవాల్ విసిరారు. తాను ఎక్కడైనా ఈ మాట అన్న ట్టు రికార్డు ఉంటే బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తనపై మల్కాజి గిరి ఎమ్మెల్యే, ఆయన అనుచరులు చేస్తున్న విమర్శలు అన్ని అర్ధరహితమ ని ఆయన వాటిని కొట్టిపారేశారు. గతంలో స్థానిక యాదవ, రజక కులస్తులు ఇక్కడ మహనీ యుల విగ్రహాలు ఏర్పాటు చేస్తామని తనని సంప్రదించారని, తాను సానుకూలంగా స్పందించానని తెలిపారు. తాను అధికారుల తో కలిసి సఫిల్ గూడ ట్యాంక్ బండ్ వద్ద ప్రజలకు ఇబ్బంది కలగని ప్రదేశాన్ని గుర్తించి కావాలంటే నేనే ఆ మహనీయుల విగ్రహా లను ఏర్పాటు చేయిస్తానని కార్పొరేటర్ స్పష్టం చేశారు. మల్కాజిగిరి అభివృద్ధికి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి చేసింది శూన్యమని, నియోజకవర్గం అభివృద్ధికి ఏడాదిన్నర కాలంలో ఎమ్మెల్యే తెచ్చిన నిధులు గుండు సున్నా అని కార్పొరేటర్ తేల్చి చెప్పారు. మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధి చేయించడం చేతకాక, మీ చిల్లర బ్యాచ్ తో నాపై విమర్శలు చేయిస్తూ ప్రెస్ మీట్ లు పెట్టిస్తారా..? అని కార్పొరేటర్ గరం గరమై నారు. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఈ ఏడాది న్నర పాలనలో తెచ్చిన నిధులు వివరాలకు సంబంధించిన 'ఆర్ టీఏ ఇన్ఫర్మేషన్' ప్రతిని, కార్పొరేటర్ శ్రవణ్,విలేకరులకు అందజేశారు. ఈ ఏడాదిన్నర పాలనలో మల్కాజిగిరి నియోజక వర్గంలో ఎమ్మెల్యే చేసిన ఘన కార్యామేమిటంటే..? సీఎం, మంత్రుల వద్దకు వెళ్లి వినతిపత్రాలు సమర్పించి, ఫోటోలు దిగి, అభివృద్ధి పనులు అన్నీ తానే చేశానని



కలరింగ్ ఇచ్చుకుంటూ, ప్రజలను మభ్యపెడు తూ గొప్ప రికార్డ్ సృష్టించారని కార్పొరేటర్ ఘాటుగా విమర్శించారు. నాన్ లోకల్ అయిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి మల్కాజిగిరిని అభివృద్ధి చేయడం చేతకావ దం లేదని, చేవలేక తన అనుచరులతో వివి ధ పార్టీల నేతల మధ్య, స్థానిక సంఘాల మధ్య చిచ్చు పెడుతూ కాలం గడుపుతున్నా రని ఆయన విమర్శించారు. మీరు ఎంత మభ్యపెట్టినా, మల్కాజిగిరి నియోజక వర్గం ప్రజలు మీ మాటలు నమ్మబోరని, వారు చాలా తెలివైన వారని, విజ్ఞులైన మల్కాజిగిరి ప్రజలకు అన్నీ తెలుసునన్నారు. అభివృద్ధి చేస్తుంది ఎవరు..? వినతి పత్రాలతో ప్రచారం చేసుకుంటూ సోషల్ మీడియాలో సొంత డబ్బా కొట్టుకుంటున్నది..ఎవరో..?మల్కాజి గిరి ప్రజలకు ఎప్పుడో తెలిసి పోయిందన్నా రు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సహకారం, ప్రత్యేక చొరవ, శ్రద్ధతోనే కేంద్ర మంత్రులు, కేంద్ర ప్రభుత్వం సహకారంతో నిధులు మంజూరు చేయించి, మల్కాజిగిరి నియోజకవర్గంలోని గౌతంనగర్, వాజ్ పేయ్ నగర్ లలో ఆర్ యుబీ, ఆర్ కె పురంలో రైల్వే వంతన విస్తరణ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని చెప్పారు. ఇందులో మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి చేసింది శూన్యమని ఆయన వెల్లడించారు. బోనాల పండుగ సమయంలో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేందుకు ఆలయా లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుందని, గతంలోనూ ఇదే జరిగింది, ఇప్పుడు ఇదే జరుగుతుంది. మీరు ఎమ్మెల్యే అయిన తరువాత కొత్తగా చేసిందేమి లేదన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఒరగ బెట్టిందేమి లేదని కార్పొరేటర్ విమర్శించారు. ఇక నైనా మీ భజన బృందంతో చీటికీ మాటికి నాపై దుష్ప్రచారం చేయించడం మానుకోవాలని, కార్పొరేటర్ శ్రవణ్, ఎమ్మెల్యేకు హితవు పలికారు.

## ఈవి పబ్లిక్ ఇష్యూ నుండి రూ. 29.90 కోట్ల వరకు సేకరించాలని యోచన

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీ, సూపర్‌టెక్ ఈవి పబ్లిక్ ఇష్యూ నుండి రూ. 29.90 కోట్ల వరకు సేకరించాలని యోచి స్తోంది, ఐపిఓ జూన్ 25న ప్రారంభమవుతుంది. కంపెనీ రూ. 10ముఖ విలువ కలిగిన 32.49 లక్షల ఈక్విటీ షేర్లను ఒక్కో షేరుకు రూ. 87 నుండి రూ. 92 ఇష్యూ ధర బ్యాండ్‌కు జారీ చేయాలని యోచిస్తోంది, షేర్లు బిఎస్ఇ ఎస్ఎంఇ ప్లాట్‌ఫామ్‌లో జాబితా చేయబడతాయి. సూపర్‌టెక్ ఈవి లిమిటెడ్ – ఎలక్ట్రిక్ టూ వీలర్లు, ఎలక్ట్రిక్ త్రీ వీలర్లు పై దృష్టి సారించి, భారతీయ ఎలక్ట్రిక్ వాహన మార్కెట్‌లో అగ్రగామి శక్తిగా ఉన్న వాటిలో ఒకటి, దాని పబ్లిక్ ఇష్యూ నుండి రూ. 29.90కోట్ల వరకు సేకరించాలని యోచిస్తోంది. బిఎస్ఈ, ఎస్ఎంఈ ప్లాట్‌ఫామ్‌లో దాని పబ్లిక్ ఇష్యూను ప్రారంభించడానికి కంపెనీకి ఆమోదం లభించింది. పబ్లిక్ ఇష్యూ జూన్ 25న సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభమవుతుంది. జూన్ 27న ముగుస్తుంది. కార్పొరేట్ మేకర్స్ క్యాపిటల్ లిమిటెడ్ ఈ ఇష్యూ యొక్క బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్.రూ. 29.90 కోట్ల ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ అనేది పూర్తిగా కొత్తగా జారీ చేయబడిన 32,49,600 ఈక్విటీ షేర్ల ఇష్యూ, ఒక్కొక్కటి రూ. 10 ముఖ




విలువ కలిగి ఉంటుంది. ఈ ఇష్యూ ధర పరిధి రూ. 87 %-% రూ. 92. ఇష్యూ ద్వారా వచ్చే ఆదాయంలో, కంపెనీ రూ. 16.50 కోట్లను వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు నిధులు సమకూర్చుకోవడానికి, రూ. 3 కోట్లను కొన్ని రుణాలలో కొంత భాగాన్ని తిరిగి చెల్లించడానికి మరియు మిగిలిన వాటిని సాధారణ కార్పొరేట్ ప్రయోజనల ఇష్యూ సంబంధిత ఖర్చులకు ఉపయోగించాలని యోచిస్తోంది. దరఖాస్తు కోసం కనీస లాట్ సైజు 1,200 షేర్లు, అంటే ఒక్కో షేరుకు రూ. 92 అధిక ధర పరిధిలో రూ. 1,10,400 కనీస పెట్టుబడి. ఈ ఇష్యూ కోసం రిటైల్ కోటా 47.51%, 47.47%, యుఐబి 5.02% మార్కెట్ మేకర్ 5.02%.

## వికసిత్ భారత్ సంకల్ప సభకు తరలిన బీజేపీ శ్రేణులు

**నరేంద్ర మోదీ 11 ఏళ్ల విజయవంత పాలనపై సంబురాలు**





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్ లో ఆదివారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వికసిత్ భారత్ సంకల్ప సభ'కు మౌలాలి డివిజన్ నుండి బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ద్వారకామయికాలనీ , రాక్ హిల్ కాలనీ, సుధానగర్ తదితర కాలనీల ప్రజలు ఈ సభకు బస్సులలో బయలుదేరి వెళ్లారు.

బీజేపీ నేతల సంబురాలు... ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 11 ఏళ్ళ విజయవంతం పాలన, మల్కాజిగిరి ఎంపీగా ఈటెల రాజేందర్ ఏడాది విజయవంతమైన పాలన పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా కార్పొరేట ర్ సునీత శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో మౌలా లిలో బీజేపీ పార్టీ నాయకులు టపాసులు పేల్చి, స్వీట్ తినిపించుకుని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జై...మోదీ...జై ఈటెల..భారత్ మాతాకీ జై... అంటూ బిగ్గ రగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వాసుదేవరావు, గున్నాల చంద్రశేఖర్ యాదవ్, డివిజన్ అధ్య క్షుడు శివగౌడ్, నాయకులు సింగం లింగా రావు, మధుసూదన్,ఫణీంద్ర, మోహన్ రావు, రామక్రిష్ణ, వెంకటరమణ, నటరాజ, దాసు, శివ,శేఖర్,రాధాభాయ్, శిరీష,రేఖ, దేవిక, సుజాత వివిధ కాలనీల ప్రజలు పాల్గొన్నారు

## శక్తి గణపతి దేవాలయం కమిటీ సేవా గుణం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రామకోఠి ప్రాంతానికి చెందిన శక్తి గణపతి దేవాలయం కమిటీ సభ్యులు నోట్ పుస్తకాలు, పెన్నులు, స్లేట్స్ పంపిణీ చేశారు. సోమవారం ఆ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాల విద్యార్థులకు ఆలయ కమిటీ బోర్డు సభ్యులు అందజేశారు. గత 18 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక్కరోజు దాదాపు 25 వేల నుంచి 30 వేల నోటు పుస్తకాలను అందజేసినట్లుగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ అంజన కుమార్ యాదవ్, గన్ ఫౌండ్రీ మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్తా, దేవాలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ యాదవ్, సభ్యులు రఘునందన్, రామ్ కిషోర్ రాటి తదితరులు పాల్గొన్నారు.

## సాయం కళాశాలలో తెలుగు కోర్సులు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ సారస్వత పరిషత్ ప్రాచ్య కళాశాల (సాయం,) లో వివిధ తెలుగు కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. తెలుగు భాషా సాహిత్యాల్లో పీడీసీ (ప్రీ డిగ్రీ కోర్సు), బిఏ (లాంగ్వేజ్) ఎంఏ (లాంగ్వేజ్) కోర్సులు నడుస్తున్నాయి. తెలుగు పండితులుగా, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఆచార్యులుగా, అధికారులుగా, పాత్రికేయులుగా ఈ కోర్సులు చదివిన వారు స్థిరపడ్డారు పదో తరగతి ఉత్తీర్ణులైన వారు రెండేళ్ల పీడీసీ కోర్సు కు అర్హులు, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు బిఏ (లాంగ్వేజ్) లో డిగ్రీ ఆన్లైన్ సిస్టం (దోస్త్) ద్వారా ప్రవేశం పొందవచ్చు. తెలుగు ద్వితీయ భాషగా డిగ్రీ ఉత్తీర్ణులైన వారు ఎం ఏ (లాంగ్వేజెస్) కు అర్హులు. పగటిపూట వివిధ ఉద్యోగాలు చేసుకుంటూ ఈ తెలుగు కోర్సులు చదువుకోవాలని ఆసక్తి ఉన్న వారందరూ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ కళాశాలలో చేరి తరగతులకు హాజరు కావచ్చు. పూర్తి వివరాల కోసం 94410 85114 లేదా 90 32812971 నెంబర్లను సంప్రదించవచ్చునని కళాశాల కరస్పాండెంట్, పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య తెలిపారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
24 జూన్ 2025

## సిపిఐ మహాసభల విజయవంతానికి విస్తృత ప్రచారం చేయాలి : ఉమామహేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆగస్ట్ 19 నుండి 22వ తేదీ వరకు జరుగబోయే సిపిఐ రాష్ట్ర మహాసభల విజయవంతానికి విస్తృత ప్రచారం చేయాలని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ సూచించారు. సోమవారం వినాయక్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కాసర్ల నాగ రాజు అధ్యక్షతన మండల కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారతదేశంలో వంద సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ, దేశంలో మతసామరస్యత, లౌకిక రాజ్యం కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు మన జిల్లాలో జరగడం సంతోషం గా ఉందన్నారు. ఆగస్ట్ లో నాలుగు రోజుల పాటు కుత్బుల్లా పూర్ మండలంలో నిర్వహించనున్న సీపీఐ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.మహాసభల కరప త్రాలను ఇంటింటికి పంచి, అధిక సంఖ్యలో జన సమీకరణ చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన సూచించా రు. ఈ మహాసభలో 1000 మందికి పైగా ప్రతినిధులు, వాలం టర్లు, ఆహ్వానితులు, ప్రత్యేక ఆహ్వానితులు పాల్గొంటారన్నారు. రాష్ట్ర మహాసభల నిర్వహణకు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు తమ సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికై తొలిసారిగా మల్కాజిగిరికి వచ్చిన శుభసందర్భంగా ఉమా మహేష్ ను పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సిహెచ్ దశరథ్, మండల కార్యదర్శి టి.యాదయ్య గౌడ్, సహాయ కార్యదర్శి ఏ.అశోక్, సీనియర్ నాయకులు కే.ప్రభాకర్, పి.సత్యనారా యణ, బి.యాదగిరి, జె.రాములు, ఎస్.కె అజీజ్, జె.వెంకటర మణ, బి.లింగం, వి.భూమయ్య, జి.రాములు, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన రోబోటిక్ స్కార్లెస్ థైరాయిడ్ సర్జరీ విజయవంతం చేసిన, మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతదేశం అడ్వాన్స్‌డ్ సర్జరీలలో ప్రపంచ స్థాయి కేంద్రంగా మారుతోందని నిరూపిస్తూ, మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఒక గొప్ప విజయాన్ని సాధించింది. డాక్టర్ అజయ్ వరుణ్ రెడ్డి (సీనియర్ రోబోటిక్ సర్జికల్ ఆంకాలజిస్ట్, క్యాన్సర్ సర్జన్) ఆధ్వర్యంలో మొదటి రోబోటిక్ స్కార్లెస్ థైరాయిడెక్టమీ ఆపరేషన్ విజయవంతం చేశారు. ఇది మెడికవర్ గ్రూప్ చరిత్రలోనే దేశంలో, ప్రపంచవ్యాప్తంగా కూడా మొదటిసారి అని తెలిపారు. ఈ రోబోటిక్ స్కార్లెస్ థైరాయిడ్ ఆపరేషన్ చాలా అరుదుగా జరుగుతుంది. భారతదేశంలో కేవలం నాలుగైదు ఆసుపత్రులకు మాత్రమే దీనికి కావాల్సిన అధునాతన టెక్నాలజీ, నిపుణులైన సర్జన్లు ఉన్నారు. ఇప్పుడు, మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ కూడా ఆ అరుదైన గ్రూపులో చేరింది. ఇక్కడ సాధారణ థైరాయిడ్ ఆపరేషన్‌కి బదులుగా, మెడ మీద మచ్చ లేకుండా అత్యాధునిక శస్త్రచికిత్స అందిస్తారు. రోబోట్ పద్ధతి థైరాయిడ్ ఆపరేషన్‌లో ఒక కొత్త పద్ధతి. ఇందులో మెడ మీద కోత పెట్టకుండా, చేతి కింద (చంక) ఛాతీ పైభాగంలో దాచి ఉంచే చిన్న కోత ద్వారా థైరాయిడ్ గ్రంథిని చేరుకుంటారు. ఈ రోబోటిక్ పద్ధతి వల్ల కోలుకోవడం వేగంగా జరుగుతుంది, నొప్పి తక్కువగా ఉంటుంది, ముఖ్యంగా మెడ మీద ఎలాంటి మచ్చ కనిపించదు. ఇది




యువకులకు, ఉద్యోగులకు, అందాన్ని కోరుకునే వారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ ఆపరేషన్ కోసం తమ దేశాల్లో ఈ సదుపాయం లేని సుడన్ దేశానికి చెందిన 50 సంవత్సరాల శర్ఫీఫ్ అబ్దుల్లా మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కు వచ్చారు. వారికి కూడా ఈ పద్ధతిలో ఆపరేషన్ చేశారు. 48 గంటల్లోనే వాళ్ళను డిశ్చార్జ్ చేశారు. ఆపరేషన్ జరిగినట్లు ఎక్కడా ఎలాంటి గుర్తు లేదు. దీనితో అధునాతన క్యాన్సర్ చికిత్సకు, రోగులకు స్నేహపూర్వకమైన వైద్యానికి భారతదేశం ఒక మంచి గమ్యస్థానంగా మారుతోందని రుజువవుతుంది.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి ఘనంగా వర్ధంతి వేడుకలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ : శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఐఎస్ సదన్ డివిజన్ లోని లక్ష్మీ నగర్ కాలనీ పార్క్ వద్ద స్థానిక కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అక్టోబరు 21, 1951న ఢిల్లీలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించాడు.ఆ పార్టీ సంస్థాపక అధ్యక్షుడిగా ముఖర్జీ వ్యవహరించాడు.కాశ్మీర్ కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఎన్నో పోరాటాలు చేశారన్నారు.దేశవ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి తన ప్రాణాలు అర్పించిన గొప్పవ్యక్తి ముఖర్జీ అని కొనియాడారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల సేవానిబద్ధత గుర్తుగా11 మొక్కలు బిజెపి నాయకులు,కార్యకర్తలు, కాలనీ సభ్యులతో నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి, జిల్లా ప్రతినిధి వీరేంద్రబాబు,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అమర్నాథ్ రెడ్డి, గిరిధర్ రెడ్డి,బొమ్మల ప్రశాంత్, విశాల్,ముఖేష్,సుష్మ, జమున,మధుమతి,కె ఎస్ ఎన్ రెడ్డి,రమణ, వెంకట్ రెడ్డి, బాలు, కళ్యాణ్ ,సేవా, నేత, కాలనీ సభ్యులు సి ఎస్ రెడ్డి, కిషన్ రెడ్డి, యాదయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు పాత్రికేయుల పోరుబాట

- సమస్యలపై రిలే దీక్షలు షురూ
- పాత్రికేయుల మరణాలకు పాలకులదే బాధ్యత
- దీక్షలను ప్రారంభించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

హైదరాబాద్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో నిరంతరంగా కొనసాగుతున్న జర్నలిస్టుల ఆత్మహత్యలు, అనారోగ్య మరణాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పాలకుల చిన్న చూపు, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టుల జీవనప్రమాణాలు అత్యంత దారుణంగా మారుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం మహబూబ్ నగర్ పట్టణంలోని ధర్నా చౌక్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత ప్రభుత్వం పదేళ్ల జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా జర్నలిస్టుల సమస్యల ను పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం పాలమూరు లాంటి జిల్లాల్లో జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయిస్తూ పట్టాలు చేతికిచ్చారే




కానీ ఇండ్లు, ఇండ్ల స్థలాలను స్వాధీనపర్చలేదని దుయ్యబట్టారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇండ్లు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు తదితర సమస్యలపై టీడబ్ల్యూజఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా కార్యాచరణతో కూడిన పోరాటం చేస్తుందని మామిడి సోమయ్య ప్రకటించారు. ఈ రిలే నిరాహార దీక్షలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహ్మద్ రఫీ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వాకిట అశోక్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కథే నా ఆత్మకథ

### బండారు దత్తాత్రేయ రచించిన పుస్తకాన్ని అందుకున్న పుట్టా రామకృష్ణ





హైదరాబాద్, మేజర్ న్యూస్: హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ గారి రచన “ప్రజల కథే నా ఆత్మకథ” పుస్తకాన్ని సామాజిక కార్యకర్త పుట్టా రామకృష్ణ స్వయంగా గవర్నర్ చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ గారు తన నివాసానికి రామకృష్ణ గారిని ఆహ్వానించి, స్నేహపూర్వకంగా సంభాషించారు. పుస్తకాన్ని అందజేస్తూ గవర్నర్ దత్తాత్రేయ

“ఇది మూడు తరాల జీవన అనుభవాలతో కూడిన పుస్తకం. మీరు చదవండి, ఇందులో ప్రజా జీవితానికి ప్రేరణనిచ్చే ఎన్నో సంఘటనలు ఉంటాయి,” అని ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా పుట్టా రామకృష్ణ గారు స్పందిస్తూ,

“ఎంత ఎదిగినా ఒదిగే స్వభావాన్ని నిలుపుకున్న మహా మనిషి గవర్నర్ బండారు దత్తాత్రేయ. సామాన్యులను గుర్తు పెట్టుకుని మాట్లాడే గుణం ఆయన ప్రత్యేకత. ఆయన చేతుల మీదుగా ఆత్మకథను అందుకోవడం నా జీవితంలో ఒక గౌరవ ఘట్టం” అని పేర్కొన్నారు. ఈ ఆత్మకథలో గవర్నర్ దత్తాత్రేయ గారి జీవితం నుండి కొన్ని ముఖ్యమైన ఘట్టాలు విశ్లేషించబడ్డాయి. అందులో భాగంగా: “ఎక్కడ మొదలు పెట్టాను, నేను అదృష్టమంతుడిని, గల్లీ లో గడిచిన బాల్యం, డా.షిండే వల్ల సంఘ్ లోకి, కళాశాల, సంఘ్, ప్రచారక్ జీవితం, 1975 ఎమర్జెన్సీ, ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటం, కాళరాత్రి లో కడలి పొంగితే, ప్రజా జీవితం లో పెను మలుపు, 1990 లో అద్వానీ రామ రథ యాత్ర, వాజ్ పేయి దూరదృష్టి – లాహోర్ బస్సు యాత్ర, నా బలం అలయ్ –బలయ్, నేను నా కుటుంబం ఈ పుస్తకం వ్యక్తిగత అనుభవాలను, రాజకీయ స్ఫూర్తిని, సమాజంతో మమేకమై ఉన్న జీవన దృక్పథాన్ని ప్రతిబింబిస్తూ, ఒక గొప్ప దస్తావేజుగా నిలుస్తుందని పుట్టా రామకృష్ణ గారు పేర్కొన్నారు.

### ఫిలిప్స్ ఫ్లిప్‌కార్ట్‌లో తన తాజా స్మార్ట్ టీవీ సిరీస్‌ను భారతదేశంలో ప్రారంభం




హైదరాబాద్, మేజర్ న్యూస్: వినియోగ ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన బ్రాండ్ ఫిలిప్స్, భారత మార్కెట్లోకి తన తాజా స్మార్ట్ టీవీ సిరీస్ %-% ని ప్రవేశపెట్టింది. అత్యాధునిక విజువల్ పనితీరు, దృష్టికి అనుకూలమైన ఐ కంఫర్ట్ , స్మార్ట్ టెక్నాలజీ కలబోతగా రూపొందించబడిన ఈ టీవీలు 32 , 43” అంగుళాల స్క్రీన్ సైజుల్లో ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉంటాయి. మిరేజ్ సీరీస్ పీఎఫ్టీ6130లో ప్రవేశపెట్టిన 3డీఆర్ టెక్నాలజీ టీవీ ప్యానెల్‌లో లైట్ ఎనర్జీ ఎఫిషియెన్సీని పెంచి, ప్రతీ ఫ్రేమ్‌ను మరింత ప్రకాశవంతంగా, కచ్చితంగా, స్పష్టంగా చూపిస్తుంది. డీపర్ బ్లాక్స్, మెరుగైన కాంట్రాస్ట్‌తో సినిమా థియేటర్ అనుభూతిని ఇంట్లోనే పొందొచ్చు %-% ఇది బిన్జ్–వాచ్ చేసే వారికి, సినిమాల అభిమానులకు, గేమింగ్ లవర్స్‌కి ఒక ఐడియల్ ఎంపికగా నిలుస్తుంది.విజువల్ అంగిల్‌లో బౌండ్లెస్ స్క్రీన్, అల్ట్రా–స్లిమ్ బెజెల్ రూపకల్పనతో ఇది ఏ ఇంటి ఇంటీరియర్‌లోనూ నిండు–ఆధునిక ఫీల్ ఇస్తుంది. విభిన్న శైలిలో డిజైన్, శక్తివంతమైన పనితీరు మరియు స్మార్ట్ ఫీచర్ల కలయికతో ఫిలిప్స్ మిరేజ్ సీరీస్ టీవీ భారత వినియోగదారుల అభిరుచులకు తగినవిధంగా రూపొందించబడింది.ఈ కొత్త లాంచ్‌తో ఫిలిప్స్ భారతదేశంలోని హెూమ్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతో

### యాంటీ డ్రగ్ డే ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : యాంటీ డ్రగ్ డే ను పురస్కరించుకొని నారాయ ణగూడ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ యు. చంద్రశేఖర్, స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# నెంబర్ 1 గ్లోబల్ జ్యువెల్లరీ రిటైలర్‌గా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్

### నాణ్యత, డిజైన్ కస్టమర్ల సంతృప్తి పట్ల బలమైన దృక్పథంతో మలబార్ విస్తరిస్తుంది

### మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ 400 వ బ్రాంచ్ ప్రారంభోత్సవంలో మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి అహ్మద్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రపంచంలోనే అతి పెద్ద రిటైల్ ఆభరణాల వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ 400 వ షో రూమ్ ప్రారంభోత్సవంతో అంతర్జాతీయ స్థాయిలో ఒక గొప్ప మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భాన్ని సగర్వంగా వేడుక చేసుకుంది. నోయిడాలోని సెక్టార్ 18లో కొత్త షో రూమ్ ప్రారంభంతో తమ విస్తరణ కార్యక్రమాల్లో ఒక మైలురాయిగా గుర్తించబడింది. ఇది ప్రపంచ వ్యాప్తంగా మలబార్ బ్రాండ్ యొక్క వేగవంతమైన విస్తరణను బలోపేతం చే స్తుంది. మలబార్ యొక్క 400 వ షో రూమ్ ప్రారంభోత్సవం అనేది భారత దేశం, ప్రపంచ వ్యాప్తంగా మలబార్ ఉనికిని మరింతగా పెంచే లక్ష్యంతో కూడిన విస్తృతమైన, ప్రతిష్టాత్మక వృద్ధి వ్యూహంలో భాగం. ప్రస్తుతం 63 వేల కోట్ల రూపాయల టర్నోవర్, 13 దేశాలలో ఉనికి కలిగిన మలబార్ తమ బ్రాండ్ ఆదాయాన్ని ఐఎన్ఆర్ 78000 కోట్లకు పెంచాలని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 15 దేశాల్లో, భారత దేశంలోని 22 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో తమ ఉనికిని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుందని సంస్థ ప్రతినిదులు తెలిపారు. నోయిడా పట్టణం సెక్టార్ 18లో మలబార్ గ్రూఫ్ తన 400వ షో రూమ్‌ను ప్రారంభించింది. షో రూమ్‌ను ప్రారంభించిన మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి అహ్మద్, ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరక్టర్ ఓ ఆషర్, గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.పి.వీరన్‌కుట్టి, గ్రూప్ ఛీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సలీష్ మాథ్యూ, రైటైల్ ఆపరేషన్స్ హెడ్ పి.కె సిరాజ్, రీజినల్ హెడ్ ఎన్.కె ఇషాద్, మేనేజ్‌మెంట్ బృందంలోని ఇతర సభ్యులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ప్రతినిధులు తెలిపారు. 400వ షోరూమ్ ప్రారంభోత్సవ మైలురాయి మా వృద్ధి ఆశయాలకు నిదర్శనమని, భారత దేశం, ప్రపంచ వ్యాప్తంగా నెంబర్ 1 గ్లోబల్ జ్యువెల్లరీ రిటైలర్‌గా పేరు గాంచాలన్నదే మా ప్రయాణంలో నిరంతరం విస్తరిస్తున్న మా అడుగు జాడలను సూచిస్తుందని ఈ సందర్భంగా చైర్మన్ అహ్మద్ తెలిపారు. సామాజిక స్పృహతో భాధ్యతాయుతమైన సంస్థగా ఉండడానికి మలబార్ గ్రూప్ తమ ఈఎస్‌జి లక్ష్యాలను ఎప్పటికపుడు బలోపేతం చేస్తున్నామని ఈ సందర్భంగా సంస్థ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు వెల్లడించారు.

## హైదరాబాద్ జిల్లాలో డయోరియాపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టి క్యాంపులు ఏర్పాటు చేయండి-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వర్షాకాలం నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలో డయోరియాపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టి,ప్రత్యేకంగా క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి డాక్టర్లతోపాటు అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డయోరియా క్యాంపెయిన్‌పై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ 2014నుంచి అమలు చేస్తున్న ఐడిసిఎఫ్‌ను 2024నుంచి స్టాఫ్ డయోరియా క్యాంపెయిన్‌గా పునర్ నామకరణ చేసి,ప్రతి ఏటా జూన్,16నుంచి, జూలై, 31వరకు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో డయోరియా కిరోక్‌థామ్,శుభ్రత, ఓఆర్ఎస్‌తో జాగ్రతతగా ఉండు అనే థీమ్‌తో స్టాప్ డయోరియా క్యాంపెయిన్-2025ను జిల్లా అంతటా చేపట్టాలన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లల మృతి శాతం తగ్గించడమేనని, డయోరియా కారణంగా జరిగే మరణాలు ఇకపై ఒక్కటికూడ ఉండకూడదని ఆమె ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ అందించే ఓఆర్ఎస్,జింక్ టాబ్లెట్లను అన్ని పాఠశాలలు,హాస్టల్స్,అంగన్‌వాడి కేంద్రాల్లో అందుబాటులో ఉంచేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. వెంకటి, జిల్లా విద్యా,శాఖాధికారిణి ఆర్. రోహిణి ,బి.సి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,మహిళా,శిశు సంక్షేమ శాఖల అధికారులు,వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రభుత్వ ప్లీడర్, ప్రముఖ న్యాయవాది పి. శివకుమార్ దాస్ అకాలమరణం న్యాయవాద వర్గాల్లో తీవ్ర విషాదం



సోమాజిగూడ /మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన, మాజీ ప్రభుత్వ ప్లీడర్ మరియు సీనియర్ న్యాయవాది పి. శివకుమార్ దాస్ ఆకస్మికంగా మృతిచెందడం న్యాయవాద వర్గాల్లో తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. తెలంగాణ ఉద్యమం అనంతరం రాష్ట్ర తొలి ప్రభుత్వ ప్లీడర్‌గా సేవలందించిన ఆయన, న్యాయ రంగంలో తనదైన ముద్ర వేసారు.తెలంగాణ ఉద్యమ కాలంలో న్యాయవాదుల జాయింట్ యాక్షన్ కమిటీ లో కీలకంగా వ్యవహరించిన శివకుమార్ దాస్ , ఉద్యమ విజయానంతరం సిటీ సివిల్ కోర్టులో సీనియర్ న్యాయవాదిగా పనిచేశారు. కేసీఆర్ వీరాభిమాని అయిన ఆయన, పద్మశాలి వర్గానికి చెందినవారు. న్యాయ నైపుణ్యంలో ప్రతిభావంతుడిగా గుర్తింపు పొందిన శివకుమార్ దాస్ ప్రభుత్వ ప్లీడర్‌గా పనిచేసిన సమయంలో సమర్థవంతంగా తన విధులను నిర్వర్తించారు.అయితే జూన్ 22వ తేదీ సాయంత్రం తీవ్ర అస్వస్థతకు గురైన ఆయన, గుండెపోటుతో హఠాత్తుగా మృతిచెందారు. మృతిసమయంలో ఆయన వయస్సు 57 సంవత్సరాలు. పాత హైదరాబాద్‌లోని పూల్ భాగ్ ప్రాంతంలో ఆయన కుటుంబంతో నివసిస్తున్నారు. ఆయన భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే సిటీ సివిల్ కోర్టులోని న్యాయవాదులు, సహచరులు ఆయనకు అశ్రునివాళి అర్పించారు. ఆయన అంత్యక్రియల్లో పెద్ద సంఖ్యలో న్యాయవాదులు, న్యాయ సంఘ ప్రతినిధులు పాల్గొని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. నవీన్, ప్రధాన కార్యదర్శి బి. అజయ్, ఉపాధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, స్పోర్ట్స్ సెక్రటరీ అఫ్జల్, లైబ్రరీ సెక్రటరీ రాకేష్ కులకర్ణి, జాయింట్ సెక్రటరీ రాజి రెడ్డి, ట్రెజరర్ వి. నిర్మలా, సభ్యులు రాజశేఖర్ యాదవ్, వినయ్, సామ్రాట్ కే పాల్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి మాజీ చైర్మన్ తన్నీరు శ్రీరంగారావు, బీఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు మాణిక్ ప్రభు గౌడ్, తిరుమల్ రావు, కొంతం గోవర్ధన్ రెడ్డి, ఇంద్ర సేనా రెడ్డి, అనిల్, ఉపేందర్, గంగలక్ష్మణ్, చక్రధర్ రెడ్డి, పాండయ్య, బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్ తదితరులు కూడా ఆయన కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు.అంత్యక్రియలలో న్యాయవాదులు వెంకట్ రమణ యాదవ్, ప్రవీన్, జగత్ పాల్ రెడ్డి, లింగం, రాంబాబు, అప్పారావు, కరణ్, గన్ శ్యాం, జయ ప్రకాష్, శ్రీహరి, వినోద్, వేమారెడ్డి, అవినాష్ గౌడ్, హర్ష, మురళి, హంగద, చందు యాదవ్, బిక్షు, సొసైటీ సెక్రటరీ శ్రీధర్, డైరెక్టర్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.శివకుమార్ దాస్ న్యాయ సేవలు, సమాజానికి చేసిన తోడ్పాటు, తెలంగాణ ఉద్యమంలో వారి పాత్ర కాలానుగుణంగా చిరస్మరణీయంగా నిలిచిపోతాయని పలువురు అన్నారు.

## యుపిఎస్సీ పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం ఏర్పాటు-ఇన్‌ఛార్జీ డి.ఆర్.ఓ. శ్రీధర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ కేంద్రంలో జూన్,202, 22 తేదిల్లో రెండు సెషన్లలో రెండు కేంద్రాల్లో ఇండియన్ స్టాటిస్కిటల సర్వీస్,ఇండియన్ ఏకానామిక్ సర్వీస్ పరీక్షలు జూన్,21,22 తేదిల్లో ఒకే కేంద్రంలో రెండు సెషన్లలో కంబైండ్ జియో సైంటిస్ట్ పరీక్షలు యుపిఎస్సీ ఇన్‌చార్జీ డి.ఆర్.ఓ. శ్రీధర్ అన్నారు. పరీక్షలు విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.

## అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతా

### శ్రీనివాసపురం సిసి రోడ్ల ప్రారంభోత్సవంలో కార్పోరేటర్ రాగుల



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ది చేసి ఆదర్శ డివిజన్‌గా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి కాలనీల వాసులకు కావాల్సిన అన్ని రకాల మౌళిక సదుపాయలు కల్పిస్తున్నానన్నారు. డివిజన్ పరిధిలోని శ్రీనివాసపురం కాలనీలో 54 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్ల నిర్మాణానికి సోమవారం కార్పోరేటర్ కాలనీల వాసులతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసపురం కాలనీ అధ్యక్షులు దూసరి మధు గౌడ్, బాల్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ వేణు, చిన్నయాదవ్, వెంకటరమణ కాలనీ ప్రసిడెంట్ నవీన్, క్రిస్టియన్ కాలనీ ప్రసిడెంట్ హరీందర్‌రెడ్డి, నాగార్జున కాలనీ ప్రసిడెంట్ మోహన్‌రెడ్డి, సాయికిరణ్‌గౌడ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వృత్తి విద్యా కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు అప్రెంటీస్-జాబ్ మేళా- జిల్లా ఇంటర్ విద్యాధికారి డి. ఒడ్డన్న

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వృత్తి విద్యా కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకోసం సికింద్రాబాద్ వెస్ట్ మారెడ్‌పల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కాలేజీలో మంగళవారం అప్రెంటీస్,జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని జిల్లా ఇంటర్ విద్యాధికారి డి. ఒడ్డన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇంటర్ విద్య డైరెక్టర్ శ్రీకృష్ణ ఆదిత్య ముఖ్య అతిథిగా విచ్చేసి,కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంపెనీలు నిరుద్యోగ యువతను ఒకే వేదికమీదకి తీసుకువచ్చే,ఉద్యోగ అవకాశాలను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. చదువు పూర్తి అయిన వెంటనే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ మేళా ప్రధాన ఉద్దేశ్యమన్నారు. జిల్లా విద్యాధికారి ఓ. ఒడ్డెన్న ప్రసంగిస్తూ ఈ మేళాను విజయవంతం చేయడానిఇక ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి,గత వారం రోజులుగా పరిశ్రమల సర్వే నిర్వహించి,విద్యార్థులకు,కంపెనీలకు సమాచారం అందించామన్నారు. ఈ మేళాలో మొత్తం 53 కంపెనీలు,572 మందివిద్యార్థులను ఇంటర్వ్యూ చేశారు. తర్వాత విద్యార్థుకు నేరుగా సెలెక్ట్ చేసి తగిన సమాచారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ విద్యా జాయింట్ డైరెక్టర్ వెంకయ్య నాయక్, జాయింట్ సెక్రెటరి జ్యోస్న రాణి, కస్తూర్బా జూనియర కళాశాల సొసైటీ సెక్రెటరి అల్తాఫ్ హుస్సేన్,కోశాధికారి సురేందర్‌రావు, ప్రిన్సిపాల్ చారుమతి,కో-ఆర్డినేటర్ సురేందర్‌రెడ్డితోపాటు జిల్లాలోని 22 ప్రభుత్వ,30 ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాల్స్,లెక్చరర్లు,రంగారెడ్డి,వికారాబాద్,నాగర్‌కర్నూల్,నిజామాబాద్,ఖమ్మం వంటి ఇతర జిల్లాలనుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి ఆశీస్సులు అందుకున్న కార్పొరేటర్ రోజాదేవి దంపతులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అమెరికా, న్యూజెర్సీ, విలింగ్ బోరోలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళా శాసనములతో నూతన ఆశ్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా సేవా కాలం, తీర్థ గోష్టి అనంతరం శతపథిష్ఠి యజ్ఞం వైభవంగా నిర్వహించబడింది. చిన్నజీయర్ స్వామిజీ నేతృత్వంలో దివ్యప్రబంధం, భజనలు, విష్ణుసహస్రనామ పారాయణం నిర్వహించారు. 108 దివ్యదేశాలను స్మరించుకుంటూ యజ్ఞం కొనసాగించారు. ఈ సందర్భంగా దక్షిణ న్యూజెర్సీలో విశిష్టాద్వైత సంప్రదాయానికి బలమైన స్థాపన ఏర్పడింది. ఈ మహత్తరమైన కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు పాల్గొన్నారు.

# మరవలేని చీకటి రోజులవి

● ఎమర్జెన్సీ ఘటనను పాఠ్యాంశంగా చేర్చాలి ● అప్పుడే ప్రజాస్వామ్య రక్షణ కోసం పోరాటస్ఫూర్తి పెరుగుతుంది ● యువతలో రాజకీయ చింతన చచ్చుబడింది ● ఇది ప్రజాస్వామ్యానికి చేటు ● యువతరం రాజకీయాల్లోకి రావాలి...అప్పుడే దేశ రాజకీయాల్లో మార్పు
● భారత సురక్ష సమితి జాతీయ ఉపాధ్యక్షులు సి.అశోక్ కుమార్ యాదవ్



చార్మినార్, మేజర్ న్యూస్: భారతదేశ చరిత్రలో ఎమర్సెన్సీగురించి తెలియని వారుండరు. కానీ ఎమర్జెన్సీ అంటే ఇపుడు కొత్తగా పుట్టుకొచ్చే తరాలకు తెలియకపోయే పరిస్థితులు ఏర్పడవచ్చు. కానీ వీటి గురించి తెలిసిన వారు మాత్రం ఆ నాటి చీకటి రోజులను మరవలేరు. భారతదేశంలో ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నాటి రోజుల చర్చ మరోసారి తెరపైకి వచ్చింది. భారత దేశ చరిత్రలోనే ఎమర్జెన్సీ రోజులు మరవలేని చీకటి రోజులని నాటి పరిస్థితులను వివరిస్తూ మరోసారి నాటి అనుభవాలను కళ్లకుకట్టినట్లు చెప్పారు భారత సురక్ష సమితి జాతీయ ఉపాధ్యక్షులు సి.అశోక్ కుమార్ యాదవ్. యావత్తు దేశంలో ఎమర్జెన్సీ రోజుల్లో నాటి హేమహేమీ నాయకులను నాటి ఇందిరాగాంధీ సర్కార్ కట్టకటకట్టల్లోకి నెడితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అందులోనూ హైదరాబాద్ పాతబస్తీకి చెందిన సి.అశోక్ కుమార్ యాదవ్ దాదాపు 18 నెలలు జైలు జీవితం గడిపారు. ఎమర్జెన్సీ కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఇంతకాలం జైలు జీవితం గడిపిన వారు ఆయన ఒక్కరే కావడం విశేషం. ఏబీవీపీ నేతగా తాను విద్యార్థి దశలో ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న నాటి అనుభవాలను సి.అశోక్ కుమార్ యాదవ్ మరోసారి నెమరవేసుకొన్నారు. నోరెత్తితే చాలు జైలు అని నాటి ఇందిరాగాంధీ సర్కార్ ప్రజాస్వామ్యదేశమైన భారతదేశంలో ప్రజలనుంచి ప్రశ్నించే హక్కులను కాలరాశారని పేర్కొన్నారు. లోక్ జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వంలో ఎమర్జెన్సీ వ్యతిరేంగా దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున్న ఉద్యమం సాగిందని, ప్రజాస్వామ్య పరిక్షణ కోసం నాడు యువత ముందుకొచ్చి పోరాడిందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నాటి యువతలో అలాంటి దేశభక్తి ఉండేదని, అదే వారిని పోరాటం వైపునకు నడిపిందని అశోక్ కుమార్ యాదవ్ వెల్లడించారు. ఎమర్జెన్సీ సమయంలో తనతోపాటు వెంకయ్యనాయుడు, బండారు దత్తాత్రేయ, నల్లు ఇంద్రసేనా రెడ్డి, వరవర రావు, గౌతు లచ్చన్న వంటి హేమహేమీల అరెస్ట్ అయ్యారని వారంతా వేర్వేరు జైలలో ఉండగా తనను ముషీరాబాద్ జైలులో ఉంచారని ఆయన పేర్కొన్నారు. ఎమర్జెన్సీ సమయంలో న్యాయ వ్యవస్థలను అచ్చేతనంగా మార్చి ప్రజలనుంచి ప్రశ్నించే హక్కును హరించి పత్రికా స్వేచ్ఛను ఇందిరా గాంధీ సర్కార్ కలరాసిందని గుర్తుచేసుకొన్నారు. మాట్లాడమే నేరంగా మారిన నాటి రోజుల్లో తనను ఎందుకు అరెస్ట్ చేశారో చెప్పాలని హైకోర్టులో పిటీషన్ వేసి నాటి ఎమర్జెన్సీ దమనకాండను తాను ప్రశ్నించానని ఆయన పేర్కొన్నారు. దేశంపై ఉన్నభక్తియే తనను ఈ పోరాట మార్గంలో నడిపిందన్నారు. ఇలాంటి దేశభక్తి భవన లోపం



నేటి తరంలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంద న్నారు. అందుకే రాజకీయాలలో సిద్దాంతాలు నైతిక విలువలు లేకుండా పోయాయని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. వ్యాపారవేతలు, డబ్బును వెదజల్లేవారు రాజకీయాలలోకి వస్తూ దేశ పాలనా వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నారని అశోక్ కుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తంచేశారు. అందుకే యువతలో దేశ భక్తి భావన పెరగాలంటే ఎమర్జెన్సీ సమయంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేసిన ఉద్యమం నేటి తరానికి తెలియాల్సివుందన్నారు. అందుకే ఎమర్జెన్సీ ఘటనను పాఠ్యపుస్తకంలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందుకోసం తాను యూజీసీ అధికార్లతోనే మానవ వనరుల వంత్రిత్వశాఖతో నే సంద్రపదింపులు జరిపానని ఆయన వెల్లడించారు. ఎమర్జెన్సీ నాటి తరం ఎలా ఎదుర్కొందో తెలిస్తే నేటి రాజకీయాల లోని అనైతికతపై పోరాటే స్ఫూర్తి నేటి యువతలో పెరుగుతుందన్నారు. యువత రాజకీయాలకు దూరంగా ఉండటంతో రాజకీయాలలో వ్యాపారులు జంపింగ్ రాజకీయాలు పెరిగి ఏ పార్టీ ప్రభుత్వం వచ్చినా అవినీతిలో మాత్రం మార్పురావడంలేదని అశోక్ కుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తంచేశారు. నాటి ఎమర్జెన్సీ పాఠ్యపుస్తకాలలో



చేర్చడంతోపాటు నాడు సాగిన ఉద్యమంలో పాల్గొన్న వారికి కేంద్ర ప్రభుత్వం పెన్షన్ తోపాటు నామినేటెడ్ పదవులు, రాజ్యసభ వంటి పదవులు ఇవ్వాలని అశోక్ కుమార్ యాదవ్ కోరారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడారు కాబట్టి వీరికి నామినేటెడ్ పదవులు, పదవులు అని తెలియజేసేలా చేయాలని అపుడే ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమ ప్రాధాన్యత నేటి తరానికి తెలుస్తుందని అశోక్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. .,

## డయల్ 100 కాల్‌కు స్పందించిన సైఫాబాద్ పోలీసులు-పోయిన బ్యాగును రికవరీ చేసిన పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః డయల్-100 కాల్‌కు సైఫాబాద్ పోలీసులు వెంటనే స్పందించి,ఏకంగా పోగొట్టుకున్న బ్యాగును పోలీసులు వెంటనే రికవరీ చేసి,సంబంధిత యాజమానికి అప్పగించినందుకు నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ సోమవారం తన కార్యాలయానికి సైఫాబాద్‌కు చెందిన పెట్రో కార్-1లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బి. పురుషోత్తం కుమార్,,వై.విజయ్‌కుమార్‌కు ప్రత్యేకంగా నగదు బహుమతి అందజేసిసత్కరించి, ప్రొత్సాహక సర్టిఫికేట్‌ను అందజేశారు. లక్డికాపూల్‌లోని బస్టాప్‌వద్ద ఒక బ్యాగు పోయిందని డయల్ 100కు తగిన సమాచారం లభించడంతో, వెంటనే స్థానిక పోలీసులు స్పందించి, తనిఖీ నిర్వహించగా, పొగొట్టుకున్న బ్యాగును ఇద్దరు కానిస్టేబుళ్ళు స్వాధీనం చేసుకున్నారు. ఈ బ్యాగులో 8తులాల బంగారం, 15వేల నగదు,మొబైల్ ఫోన్,ఇతర వస్తువులు ఉన్నాయని,వాటిని ఇద్దరు కానిస్టేబుళ్లు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌లో ఇన్స్పెక్టర్‌కు తగిన సమాచారం అందించగా, వెంటనే బ్యాగు పోగొట్టుకున్న బ్యాగు యాజమానికి తమ ఇద్దరు కానిస్టేబుళ్లు బ్యాగును అప్పగించడం జరిగిందని ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కారానికి కృషి




కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాటానికి కృషి చేస్తామని అధికారులు ఓ ప్రకటనలో తెలియజేసారు. సోమవారం కత్బులపూర్ గాజులరామారం సార్కిల్ 25 పరిధిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమం లో భాగంగా జిహెచ్‌ఎంసి మొత్తం 5 వినతిపత్రంలు అందాయి.టౌన్ ప్లానింగ్ విభాగం 3, ఇంజనీరింగ్ విభాగం 1, శానిటేషన్ విభాగం 1, గాజులరామారం సర్కిల్ 26 లో మొత్తం 8, దరఖాస్తులను స్వీకరించారు. ఇంజ నీరింగ్ విభాగము 3, శానిటేషన్ విభాగము 1, టౌనప్లానింగ్ విభాగము 4, యుసిడి 1 దరఖాస్తులు స్వికరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పూర్తిగా పరిశీలించి సమస్యల పరిస్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సమ్మోహనంగా ముద్రమంజీరం!




ముద్రమంజిరం-2 నృత్యోత్సవం జరిగింది.మిమిక్రి రమేశ్, అనుప్రసాద్(హెల్త్,ఫిట్‌నెస్ మోటివేటర్), సుమిత్‌రాయ్ మోడల్-అతిథులుగా హాజరయ్యారు.రవీంద్రభారతిలో జరిగిన ఈ వేడుకలో పాల్గొన్ననృత్య గురువులు వీరే-సుధాకర్‌రెడ్డి,ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, ఎం.కిరణ్మయి, ఎం.జ్యోతి,డా.జి.యుగమణిరఘు,వత్సల శర్మ, ఎం.పావని,డి.మౌనిక భార్గవిలు పాల్గొన్నారు.ఈనృత్యగురువుల శిష్యబృందం ప్రదర్శించిన నృత్యాంశాలు సమ్మోహనంగా సాగాయి.

### నాంపల్లిలోని ఏడుగుళ్ళ పోచమ్మ దేవాలయంలో బోనాల ఉత్సవాలపై ఏర్పాట్లపై చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ సమావేశం.....



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఆదివారం నాంపల్లి పటేల్ చమన్‌లోని చారిత్రాత్మకమైన శ్రీ ఏడుగుళ్ళ పోచమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాలను భారీ ఏత్తున నిర్వహించేందుకు ఆలయ కమిటీ చైర్మన్ సిహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన బోనాల ఏర్పాట్ల గురించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ అగర్వాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో కమిటీ సభ్యులు,బస్తీ సంఘాల అధ్యక్షులు,బస్తీ కమిటీ కార్యదర్శులు, ముఖ్య నాయకులు పాల్గొని బోనాల ఏర్పాట్ల గురించి ప్రత్యేకంగా చర్చించారు.

# స్వరరమణీయం..!



ముషీరాబాద్,మేజర్న్యూస్ : శిఖరం ఆర్ట్స్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో స్వర రమణీయం శీర్షికన పాటల విభావరి జరిగింది.గాయకుడు రమణారెడ్డిని ఈ కార్యక్రమంలో ఆత్మీయంగా సత్కరించారు.సమాజసేవకురాలు పి.అంజని ని ఆత్మీయంగా సత్కరించారు.‘ స్వరసమ్మోహన’ బిరుదును రమణారెడ్డికి సంస్థ ప్రదానం చేసింది.అంజని అభినందించారు.ఈ కార్యక్రమాన్ని జి.క్రిష్ణ నిర్వహించారు.



23వ డివిజన్ వాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని సోమవారం శాలువాతో సత్కరించి పలు కాలనీలోని పలు సమస్యలను వివరించడం జరిగింది దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం రాజీవ్ గృహకల్ప నివాసులు గౌస్ ఉద్దీన్ కుమార్తె ఎంగేజ్మెంట్ అయిన సందర్భంగా శ్రీనివాస రెడ్డి వారి అల్లుడు మహమ్మద్ సోఫీ తో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ (ఆటో), సత్తార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

**మేజర్ న్యూస్ నిజాంపేట్**

## అమ్మకు వందనం అనే కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాలలో మొక్కలు నాటారు

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:23): మండల బి జే పి పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యములో సోమవారం నాడు అమ్మకు వందనం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మా నికి ముఖ్య అతిథిగా రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు మచ్చ సుధాకర్ రావు పాల్గొన్నారు. ఎది ర రాజు మాట్లాడుతూ మన భారత ప్రధామంత్రి మోడీ పిలుపు మేరకు అమ్మకు వందనం అనే కార్యక్రమం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ పచ్చని చెట్లను నాట లని, అప్పుడే ప్రగతికి బాటలు వేస్తుంది అన్నాడు. అనంతరం మచ్చ సుధాకర్ రావు మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు. అమ్మా వందనం అనే కార్యక్రమం ను మన దేశ ప్రధాన మంత్రి మోడీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక్క మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషిచేయాలని ఆయన అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అటవీ ప్రాంతం లోని చెట్లు అంతరించింది అని ఆయన అన్నారు. మళ్లీ మనమందరం కలిసి అటవీ సంపదను పెంచే విధంగా చూసుకోవాలి అని ఆయన అన్నారు. చౌదరి గూడెం గ్రామంలో మొక్కలను నాటారు. రావిర్యాలా లో, ఎది ర లో ఘనంగా మొక్కలు నాటమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కోనేరు శ్రీనివాస్. బీ జె పీ నాయకులు గొల్ల రాజు. శ్రవణ్. గంగా బాస్వరజ్, రవి. యాదగిరి. సింహా ద్రి. తరుణ్. తదితరులు పాల్గొన్నారు.

## మల్కారంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్

శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 23) : జనసంఘ్ వ్యవస్థాపకులు బీజేపీ సిద్ధాంతకర్త శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ పిలుపు మేరకు లక్ష మొక్కలు నాటడమే లక్ష్యంగా రాజేంద్రనగర్ నియోజిక వర్గంమల్కారం గ్రామం బూత్ నెంబర్ 447,448 లో మాజీ బీజేపీ కిసాన్ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్యూవ్ మెంబెర్ కొత్త శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఈ.శ్రీశైలం, యూ.ప్రభాకర్, నర్సింగ్ రావు, ఎస్. శ్రీశైలం, డి. ప్రభాకర్, ఈ. కుమార్, శ్రీశైలం, ప్రవీణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొ. జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా నేతలు




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రొ. జయశంకర్ సార్ వర్ధంతిని పురస్కరించుకుని నాంపల్లి గృహకల్పలోని టి.ఎన్.జి..హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో ప్రత్యేకంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా యూనియన్ కార్యదర్శి కురాడి శ్రీనివాస్,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్, జాయింట్ సెక్రెటరి ఖాలీద్, పబ్లిసిటీ సెక్రెటరి వైదిక్,కార్యవర్గ సభ్యులు ముఖీమ్ ,ఏ.పి.ఆర్.ఓ. మహ్మద్ వహీద్, సాహితి ,శ్రీదేవి, జలీల్,మోయిన్,రాజ్‌కుమార్, వాసు, జాఫ్రీ, ఎం.డి. జుబైరుద్దీన్, శ్రీనివాస్, రఫీఉద్దీన్,వంశీధర్‌రెడ్డి,సత్యనారాయణ తదితరులుపాల్గొని, ప్రొ. జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# ‘వావ్’ మ్యూజిక్!




ముషీరాబాద్,మేజర్న్యూస్ : వావ్ సాంస్కృతిక సంస్థ సినీసంగీత విభావరి సీజన్3లోకి ప్రవేశించింది.సమాజసేవకురాలు పి.అంజనీకుమారి ముఖ్యఅతిథిగా హాజరై నిర్వాహకులను గాయకులను అభినందించారు.సంస్థ అంజనీకుమారిని ఆత్మీయంగా సత్కరించింది. ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది.సిరి,వెంకటలక్ష్మి ,శ్రీనివాస్,లక్ష్మీరత్నం, అపర్ణరెడ్డి, శ్యామల,మురళి,అగ్గిరాజు,మోహన్ ,రణధీర్‌లను ఆమె అభినందించారు.

# ‘షార్ట్’సర్క్యూట్!




ముషీరాబాద్,మేజర్న్యూస్ : ఆదివారం సాయంత్రం చిక్కడపల్లిలోని త్యాగరాయగానసభ మొదటి అంతస్తులోని కళామారుతి వేదికలో ‘షార్టు’సర్క్యూట్‌తో పొగలు వచ్చాయి.దాంతో నిర్వాహకులు వెంటనే గుర్తించి ఆర్పివేసారు.సమస్యను పరిష్కరించారు. కళామారుతి వేదిక ఆడిటోరియంలో సినీసంగీత విభావరి జరుగుతుంది ఆ సమయంలో. కేవలం చిన్నప్రమాదమేనని,షార్ట్‌సర్క్యూట్ వల్లే పొగలు వచ్చాయని ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు లేవని గానసభ అధ్యక్షుడు కళాజనార్ధనమూర్తి ఈసందర్భంగా ప్రకటించారు.కళాసంస్థలు తమ కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారంగా నిర్వహించుకోవచ్చునని భరోసా ఇచ్చారు. యధావిధిగా సోమవారం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి!

## ఘనంగా రవి కుమార్ జన్మదిన వేడుకలు



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు,అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు.సోమవారం పలుగు పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాండ్ర రాంచందర్ గౌడ్,మానేపల్లి సాంబశివరావు, యలమంచి ఉదయ్ కిరణ్,మహేందర్ ముదిరాజ్,శ్రీనివాస్ ముదిరాజ్,సురేష్ ముదిరాజ్,యాదగిరి, శంకర్ గౌడ్, నవీన్,అశోక్ గౌడ్, ప్రవీణ్ ,కృష్ణ గౌడ్, వినోద్ తదితరుల సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి గజమాలతో సత్కరించిన దోర్నాల రవి కుమార్ గౌడ్ కి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.

## నార్సింగి ఆల్కాపూర్‌లోని హోలి మేరీ కాలేజీలో యాంటీ డ్రగ్స్ ఆవేర్‌నెస్ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ నార్కొటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఆధ్వర్యంలో సోమవారం నార్సింగి ఆల్కాపూర్‌లోని హోలి మేరి కాలేజీలో యాంటీ డ్రగ్స్ ఆవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఎస్. బాలస్వామి పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ వినియోగంవల్ల కలిగే అనర్ధాల గురించి తగిన అవగాహన కల్పించారు. డ్రగ్ ఫ్రీ లైఫ్ స్టయిల్‌గా మార్చేందుకు విద్యార్థులందరు కంకణం కట్టుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డా. మాజీద్, కళాశాల లెక్చురర్లు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ స్త్రీసేవాసంస్థ యోగాడే! డా.గురజాడ శోభాపేరిందేవి




ముషీరాబాద్,మేజర్న్యూస్ :గాంధీనగర్ అభ్యుదయపాఠశాలలోఅంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని వినూత్నంగా నిర్వహించారు.తెలంగాణ స్త్రీసేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాలల బాలలతోపాటు పేరెంట్స్,నాన్నమ్మ,అమ్మమ్మ,తాతయ్యలు కూడా పాల్గొనడం విశేషం!హెరిటేజ్ ఫౌండేషన్ కూడా పాల్గొంది.కార్యక్రమ నిర్వాహకులరాలు,రచయిత్రి డా.గురజాడ శోభాపేరిందేవి మాట్లాడుతూ యోగా మన సంస్కృతిలో భాగమని అన్నారు.యోగాతో ఆరోగ్యం,జీవనప్రమాణాలు పెరుగాయన్నారు.హెరిటేజ్ ఫౌండేషన్ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ 1994నుండి వయోవృద్ధుల సంక్షేమం కోసం తమసంస్థ కృషిచేయడమే గాక మూడుతరాల వారిని ఒకే వేదికపైకి తీసుకురావడం జరుగుతుందని,వినూత్నంగా యోగాడేను మూడుతరాలవారితో యోగాచేయించడం జరిగిందన్నారు.తెలంగాణ స్త్రీసేవా సంస్థ ప్రతినిధులు అర్చన,విశాలాక్షి,కుమారి,పాఠశాల టీచర్స్ పాల్గొన్నారు